RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri
CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 300 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: బుధవారం 03-06-2026 పేజీలు : 12 వెల: 1-00

## జనసేనకు భారీ షాక్..

హౌస్ మోషన్ పిటిషన్ తిరస్కరణ



**హైదరాబాద్, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** హైదరాబాద్‌లో ఇవాళ సభ పెట్టాలనుకున్న జనసేనకు హైకోర్టులో షాక్ తగిలింది. హైకోర్టులో వేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇవాళ మధ్యాహ్నం మిగతా 2లో..



# తెలంగాణ కోటి రత్నాలవీణ

- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

**హైదరాబాద్, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం మిగతా 2లో..

## రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

- ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం
- తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం




**సిద్దిపేట, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవిస్తామని మాటిచ్చారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి మంత్రి వినిపించారు. అలాగే, హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి ఎగురవేశారు. హుస్నాబాద్ మిగతా 2లో..

## జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

- దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే ఛాన్స్
- దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృతంగా వర్షాలు



**న్యూఢిల్లీ, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నాయి. భారత వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం జూన్ 4న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దీంతో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ మిగతా 2లో..

## ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి, ప్రగతి పథానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. 'ఎక్స్'వేదికగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలూ, విజయాలూ కలగాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఉత్సాహభరితమైన సంస్కృతి, వారి అద్భుతమైన పారిశ్రామిక స్ఫూర్తితో రాష్ట్రం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన ప్రగతి శిఖరాలను, మిగతా 2లో..

## జనసేన పుట్టిందే తెలంగాణలో

- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చుకున్నా
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ



**హైదరాబాద్, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో మిగతా 2లో..

## కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే

సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత కుమార్తెను కుటుంబం నిర్వచనం నుంచి మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ, బాంబే హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. వివాహం కారణంగా అర్హత ఉన్న కూతురికి సామాజిక సంక్షేమ ప్రయోజనాలు లేకుండా చేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. యూపీకి చెందిన ఒక వివాహిత మహిళ తన తల్లి మరణం తర్వాత రేషన్ షాప్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయగా, 'వివాహిత కూతురు' అనే కారణంతో నిరాకరించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు యూపీ అధికారులను నాలుగు వారాల్లో లైసెన్స్ ఇవ్వాలని ఆదేశించింది.

## మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హోర్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!!



**న్యూఢిల్లీ, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం మిగతా 2లో..

## సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

పంటల వైవిధ్యంపై గ్రామసభల్లో రైతులకు సూచన

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్



**హైదరాబాద్, జూన్ 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఓటరు జాబితా పక్రియలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. 'సర్' పక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 4, 6, 9, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన వివరించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్లలో ఆయన వీడియో మిగతా 2లో..

## బెంగాల్‌లో ట్రీట్మెంట్ అందడం లేదు

అభిషేక్ బెనర్జీని హైదరాబాద్‌కు తరలిస్తాం

మాజీ సీఎం మమతా బెనర్జీ వెల్లడి



**సోనార్‌పూర్, జూన్ 2 (ఆర్ఎన్ఎ):** పశ్చిమ బెంగాల్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభిషేక్ బెనర్జీపై దక్షిణ 24 పరగణా జిల్లాలోని సోనార్‌పూర్‌లో శనివారం జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత మిగతా 2లో..

**మొదటి పేజీ తరువాయిలు**

# జనసేనకు భారీ షాక్..

బహిరంగ సభ పెట్టాలని జనసేన అనుకుంది. ఇందుకు ఉదయం పిటిషన్ వేసింది. ఐతే.. హైకోర్టు.. పిటిషన్‌పై విచారణకు టైమ్ లేదనీ.. ఇంత సడెన్‌గా విచారణ అంటే కష్టమని అభిప్రాయపడింది. పోలీసుల అభ్యంతరాలను తెలుసుకున్న హైకోర్టు.. పిటిషన్‌ని కొట్టివేసింది. ఐతే.. సాయంత్రం పవన్ కళ్యాణ్ జూబ్లీహిల్స్ లోని తన ఇంట్లో పెట్టే ప్రెస్ మీట్‌కి మాత్రం అనుకూల పరిని?తులు ఉన్నాయి. కాబట్టి.. సభకు సంబంధించి జనసేన నెక్స్ట్ మరో తేదీ ఏదైనా నిర్ణయించుకునే ఛాన్స్ ఉంటుంది. హైదరాబాద్‌లో ఇవాళ తెలంగాణ నవ నిర్మాణ సేన పేరుతో సభ పెట్టుకోవాలని జనసేన పార్టీ అనుకుంది. ఐతే.. భద్రతా కారణాలు, ట్రాఫిక్ ఇతరత్రా కారణాలతో పోలీసులు ఈ సభకు అనుమతించలేదు. ఇదే విషయాల్ని హైకోర్టుకు కూడా చెప్పారు. చివరకు హైకోర్టు పోలీసుల వాదనకే మొగ్గు చూపింది. అందువల్ల జనసేన పిటిషన్‌పై విచారణ జరగకుండానే.. దాన్ని కొట్టేసినట్టైంది. ఇది జనసేనకు ఒక ఎదురుదెబ్బ లాంటిదే కాబట్టి.. ఇవాళ సాయంత్రం పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తారు? ప్రెస్‌మీట్‌లో ఏం చెబుతారనేది ఆసక్తిగా మారింది.

# రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ నంబర్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటైందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తె తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని, కోట్లాదిమంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ, నేడు అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని ఉద్ఘాటించారు. తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వంలో మరింత సమానత్వంతో, మరింత ప్రగతితో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

సంపదను సాధించి.. దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ వాయువ్య ప్రాంతం నుండి విడిపోయి, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా భారతదేశంలో సరికొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన సంగతిని ఈ సందర్భంగా జాతీయ మీడియా గుర్తుచేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విశిష్టమైన సంస్కృతి, అద్భుతమైన పారిశ్రామిక నైపుణ్యంతో దేశ గమనంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ రాష్ట్రం మరిన్ని ప్రగతి శిఖరాలను అధిరోహిస్తూ, భారతదేశ కీర్తి ప్రతిష్టలను మరింత గొప్పస్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. జై తెలంగాణ!' అంటూ ముగించారు.

# జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

తెలిపింది. ముఖ్యంగా కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అరేబియా సముద్రం మీదుగా తేమతో కూడిన గాలులు బలపడుతుండటంతో రుతుపవనాల కదలిక వేగవంతమవుతోంది. దీని ప్రభావంతో కేరళతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. అయితే రుతుపవనాల ప్రారంభంతో పాటు పలు ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని అంచనా వేసింది. దీంతో విద్యుత్ స్తంభాలు, తాత్కాలిక నిర్మాణాలు, వ్యవసాయ పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచించింది. ఉత్తరాదిలోని ఢిల్లీ-ఎన్సీఆర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో ఇటీవల నమోదైన తీవ్ర ఎండల నుంచి ఉపశమనం కొనసాగనుంది. ఆ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గత కొన్ని రోజులుగా అక్కడ గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు తెలిపింది. అదేవిధంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి మధ్య భారత రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తూర్పు భారతదేశంలోని బిహార్, ఝార్ఖండ్, బంగాల్?లో రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, తొలుత మే 26నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకవచ్చునని ఐఎండీ అంచనా వేసింది. అయితే, ఆ అంచనాలను మే 29న సవరించి, తదుపరి వారంలో రావచ్చునని పేర్కొంది. మరోవైపు, వాతావరణంలో ఏర్పడిన ఎల్? నినో పరిస్థితుల వల్ల ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. పసిఫిక్? మహా సముద్ర ప్రాంతంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయని, జూన్?లో అవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్?లో బలపడే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు, తీవ్రమైన ఎండల ప్రభావంతో దేశం వేడెక్కిపోతోంది. మధ్యాహ్నా సమయంలో ఎండ తీవ్రతకు బయటకు రావడానికి జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ఎండలతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి మరికొన్ని రోజులపాటు నిరీక్షణ తప్పేలా లేదని వాతావరణ శాఖ చెబుతోంది. మరోవైపు, రెండుమూడు రోజుల తర్వాతైనా రుతుపవనాలు కేరళకు వస్తాయా అని కొందరు నిపుణులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఇక, రుతుపవనాల రాకతో వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కేరళలోని పలు ప్రాంతాల్లో ఆరెంజ్?, ఎల్లో అలర్ట్? జారీ చేశారు. మొత్తం 9 జిల్లాల్లో ఎల్లో అలర్ట్? జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# తెలంగాణ కోటి రత్నాలవీణ

(మొదటి పేజీ తరువాయి)

అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. .కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

# జనసేన పుట్టిందే తెలంగాణలో

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కళ్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కళ్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు పవన్ కళ్యాణ్ చురకలంటించారు.తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష మందికిపైగా జనసేన నాయకులు, సైనికులు ఉన్న.. తెలంగాణలో కేడర్ తరఫున ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణలో జనసేన పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. ఇక్కడి నాయకులంతా 2007-08 నుంచి.. అప్పటి యువరాజ్యంలో సభ్యులని వివరించారు. తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేకమన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు. వైసీపీ తనను ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టనివ్వనంటే ఈ ప్రాంతం ఆదరించిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే తాను అధికారం కోరుకోలే దన్నారు. అలాంటిది తెలంగాణలో ఎందుకు కోరుకుంటానని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు, నాయకులకు ఆంధ్రప్రదేశ్‌పై విద్వేషం లేదన్నారు. విద్వేషం చూపించి ఉంటే ఆ రాష్ట్ర ప్రజలు ఇక్కడ తిరిగేవారు కాదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో తనకేం పని కొందరు ప్రశ్నిస్తున్నారన్నారు. మీరు ఎవరు తనను బెదిరించడానికి అని ప్రశ్నించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అని వారిని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నిలదీశారు. తనపై దాడులు చేస్తామంటున్నారన్నారు. తనకు తెలంగాణలో కంటే ఏపీలోనే బెదిరింపులు అధికంగా ఉన్నాయని చెప్పారు. 2019 తాను ఓడిపోయినప్పుడు.. తెలంగాణ వాసులే.. ఇక్కడ ఆ పరిస్థితి రాదన్నారని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణలో జనసేన ఎదగాలని ఎంతగానో ఎదురుచూస్తున్నారని తెలిపారు. మీరు ఎన్ని తిట్లు తిట్టినా.. తన గుండెలో తెలంగాణ ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీ గూండాల బెదిరింపుల ముందు ఈ బెదిరింపులు ఓ లెక్కా? అని అన్నారు. ఓ విశ్లేషకుడు ఇక్కడ తన గురించి తప్పుగా మాట్లాడారని తెలిపారు. ఆ విశ్లేషకుడి వల్లే ఈ గొడవ మొదలైందన్నారు. ఆ వ్యాఖ్యలపైనే జనసేన సైనికులు స్పందించారని వివరించారు. కొన్ని చోట్ల కేసులు పెట్టారు.. అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 13 ఏళ్లు గడుస్తున్నా ఇంకా మేం నోరు మూసుకుని కూర్చోవాలా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో మార్పు తప్ప మేం అధికారం కోరుకోవడం లేదని పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. వాళ్లను అక్కడి నుంచి వెళ్లిపోమనడం కరెక్టేనా? అని ప్రశ్నించారు. ఇదిలావుంటే జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జూబ్లీహిల్స్ నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆయన నివాసం వద్దకు భారీగా అభిమానులు, జనసేన కార్యకర్తలు చేరుకున్నారు. పవన్ ఇంటి వరకు వారిని పోలీసులు అనుమతించకపోవడం, అలాగే, జనసేన తలపెట్టిన జన సంకల్ప సభకు అనుమతి నిరాకరించడంపై కార్యకర్తలు ఆందోళనకు దిగారు. పవన్ ఇంటివైపు వెళున్న జనసేన శ్రేణులు, అభిమానులను పోలీసులు అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పవన్ నివాసం సమీపంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# బెంగాల్‌లో ట్రీట్మెంట్ అందడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తృణమూల్ కాంగ్రెస్, బీజేపీల మధ్య పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. పలు ప్రతిపక్ష పార్టీల నేతలు సైతం అభిషేక్ బెనర్జీపై దాడిని తీవ్రంగా ఖండించారు. మమతా బెనర్జీ మేనల్లుడు, ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎన్నికల అనంతరం జరిగిన హింసతో ప్రభావితమైన కుటుంబాలను పరామర్శించడానికి సోనార్‌పూర్‌లో వెళ్లారు. ఈ సమయంలో ఆయన కాన్వాయ్‌పై, ఇటుకలు, రాళ్లు, గుడ్లు విసిరారని ఆరోపణలు వచ్చాయి. ఈ దాడిని బీజేపీ కార్యకర్తలు చేశారని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, అభిషేక్ బెనర్జీతో పాటు మాజీ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. దాడి తర్వాత అభిషేక్ బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ తనపై హత్యాయత్నం జరిగిందని చెప్పారు. "వారు నన్ను చంపాలనుకున్నారు. మొత్తం ఘటన కెమెరాలో రికార్డయింది. ఈ విషయాన్ని బెంగాల్ హైకోర్టు, గవర్నర్‌కు తెలియజేస్తాం. కోర్టుకు ఆశ్రయించి న్యాయం కోరతాం. అవసరమైతే సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తాను" అని అన్నారు. ఈ దాడిని బీజేపీ చేయించిందని, భద్రతా వ్యవస్థలో కావాలనే లోపం చేశారని ఆరోపించారు. ఇదే బీజేపీ చెప్పే ప్రజాస్వామ్యం. ఎన్నికల ఫలితాలు వచ్చి నెల కూడా కాలేదు, పోలీసులు ఎక్కడా కనిపించడం లేదని అభిషేక్ అన్నారు. అభిషేక్ బెనర్జీ తనతో ఉన్న భద్రతా సిబ్బంది దాడి గురించి పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారని, అయినప్పటికీ కావాల్సినంత పోలీసు బలగాలు సంఘటనా స్థలానికి చేరుకోలేదని ఆరోపించారు. భద్రతా అధికారులు నిరంతరం సమాచారం ఇస్తున్నా పోలీసులు రాకపోతే, ఈ ఘటన జరగాలని ఉన్నతాధికారులు కోరుకున్నారని తేలిపోయిందన్నారు. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి, మేము కోర్టును ఆశ్రయిస్తాం అన్నారు. అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై దాడిగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. టీఎంసీ ఎంపీపై దాడి కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్యం, ప్రజల తీర్పుపై దాడిగా పేర్కొన్నారు. ఇది బీజేపీ ప్రతీకార రాజకీయాలకు ఉదాహరణ అని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. బెంగాల్‌లో పాలకులు హంతకులుగా మారారు, ఇలాంటి పనులు చేయడానికి బీజేపీ సిగ్గుపడాలన్నారు.

# మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నిమ్ నివేదించింది.ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది.దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో పంటల వైవిధ్యతపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపైనా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామసభల్లో పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు చేయాలన్నారు. వర్షాకాల సన్నద్ధతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నీటి నిల్వల నివారణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు. మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని చెప్పారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎస్‌హెచ్‌జీ సభ్యుల భాగస్వామ్యంతో గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు సూచనలు చేశారు.


**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL, CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S NO. 995 OF 2026**

Mr.Yellepeddi Chandra Sekhar,
S/o. Late Y.P.Veera Bhadraiah, A/o. 64 years,
R/o. 2-2-185/56/G/1/A, Somasundar Nagar,
Bagh Amberpet, Hyderabad -13.

Mr.Yellepeddi Siva Rama Krishna,
S/o. Yellepeddi Chandra Sekhar, A/o. 34 years,
R/o. 2-2-185/56/G/1/A, Somasundar Nagar,
Bagh Amberpet, Hyderabad -13 .

Mr.Yellepeddi Raja Sekhar ,
S/o. Yellepeddi Chandra Sekhar, A/o. 32 years,
R/o. 2-2-185/56/G/1/A, Somasundar Nagar,
Bagh Amberpet, Hyderabad -13 . …. Plaintiffs

And

The Tahsildar – Amberpet Mandal, Hyderabad.

All Concerned. .... Defendants

To,

The above named Plaintiffs have filed the above Original Suit bearing O.S.No.995 OF 2026 on the file of the HON'BLE XIX JUNIOR CIVIL, CITY CIVIL COURT AT HYDERABAD, for Declaration of Legal Heirs. Please take notice that the above O.S. is stands posted to 11-06-2026 for your appearance and in case of default to appear in person or through Counsel, the above suit will be heard and determined accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)

**ADAPA LAKSHMI KANTAM**
**ADVOCATE**



Truhome FINANCE

**DEMAND NOTICE**

**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**(మునుపటి పేరు: శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోర్ నం.5, పాత నం.11, 2వ లేన్, సెనోటాఫ్ రోడ్, అల్వార్ పేట , తేనాంపేట, చెన్నై – 600018
హెడ్ ఆఫీస్: లెవెల్ 3, వోక్హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ C-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై – 400051 వెబ్‌సైట్: www.truhomefinance.in

ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) నుండి పొందిన రుణ సౌకర్యాల అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో ఈ క్రింది రుణగ్రహీతలు విఫలమ అయ్యారని మరియు పేర్కొన్న రుణ ఖాతాలను నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI ACT)లోని సెక్షన్ 13(2) కింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది, వారి చివరి చిరునామాలో. పేర్కొన్న డిమాండ్ నోటీసుతో పాటు, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయబడు తున్నది.
సెక్షన్ 13(2) కింద పంపిన రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసుల వివరాలు మరియు అక్కడ క్లెయిమ్ చేయబడిన మొత్తం కింద ఇవ్వబడ్డాయి-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ పేరు & చిరునామా | సురక్షిత ఆస్తుల ఆస్తి చిరునామా | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం రూ. |
| --- | --- | --- |
| శ్రీ.బాదము శ్రీనివాసులు S/O బాదము బీచు పల్లయ్య శ్రీమతి బాదం సరిత W/O శ్రీ.శ్రీనివాసులు బీ R/O 1-4 BH0007 భరత్ నగర్ ఐఈజా మండలం IEEJ మహబూబ్ నగర్ తెలంగాణ భారతదేశం 509127 లోన్ మొత్తం -రూ.1901250 & 1392288 1024505/- 06-05-2026 NPA తేదీ ఖాతా సంఖ్య: SELHKUNL0000769 & SHLHKUNL0000618 & TLPHKUNL0001129 | ప్లాట్ బేరింగ్ NOS.38 & 39 IEEJA గ్రామం మరియు మండలం జోగులాంబ గద్వాల్‌లో 177.7 SQ YDS జిల్లా గద్వాల్ సబ్ రిజిస్ట్రేషన్. తూర్పు: 15 రోడ్, వెస్ట్: 20 రోడ్, ఉత్తరం: తెలుగు ప్లాట్లు కిష్టమ్మ తెలుగు సౌత్ ప్లాట్ హనుమంతుడు | డిమాండ్ నోటీసు తేదీ - 13-05-2026. లోన్ ఖాతా నెం. SELHKUNL0000769 & SHLHKUNL0000618 & TLPHKUNL0001129 సూచన క్రింద 31-05-2026 నాటికి డిమాండ్ నోటీసు మొత్తం రూ.1701053/-(పదిహేడు లక్షల ఒక వెయ్యి యాభై మూడు మాత్రమే) & రూ.840428 (ఎనిమిది లక్షల నలభై వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) . |

మీరు రుణగ్రహీతలుగా, పై పేర్కొన్న బకాయి మొత్తాన్ని ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల లోపు పూర్తిగా చెల్లించవలసిందిగా దీనివల్ల ఆదేశించబడుచున్నారు. చెల్లింపుదాకా కలిగే వడ్డీ మరియు జరిమానా వడ్డీతో సహా మొత్తం బకాయిని చెల్లించాలి. అలా చేయని పక్షంలో, సదరు భద్రతలను అమలు చేయుటకు SARFAESI ACT ప్రకారం తగిన చర్యలు తీసుకోవలసి ఉంటుందని తెలియజేయబడుచున్నది. అదేవిధంగా, ఆ చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, మా సమ్మతి లేకుండా పై పేర్కొన్న భద్రతలను అమ్మకం, లీజ్ లేదా ఇతర మార్గాలలో బదిలీ చేయరాదని మీకు తెలియజేయబడుచున్నది.

స్థలం: కర్నూలు, గద్వాల్
తేదీ : 03.06.2026

సం /- అధికృత అధికారి – ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(మునుపటి పేరు శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# పెట్రోల్ రేషనింగ్ పెడితేనే మేలు!

చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ది కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్‌ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యమ్నాయ పద్దతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.

# అకాల వర్షాలతో రైతులు కన్నీరు

## తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం... ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు



**హైదరాబాద్, జూన్ 2(ఆర్‌ఎన్‌ఎ):** ఆరుగాలం కష్టపడి పండించిన పసిడిపంట చేతికొచ్చే సమయానికి అన్నదాతను ప్రకృతి పగబట్టి ఆడుకుంటోంది. ఉదయం పూట భగభగ మండుతున్న ఎండలు కమ్మేస్తుంటే.. రాత్రి కాగానే విరుచుకుపడుతున్న కారుమబ్బులు, భయపెడుతున్న ఈదురుగాలులు, అకాల వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాతావరణం పూర్తిగా అతలాకుతలమైంది. పగలు దంచికొడుతున్న ఎండల తీరు ఒకలా ఉంటే రాత్రివేళ ముంచుకొస్తున్న అకాల వర్షాలు రైతన్నల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రకృతి కన్నెర్ర చేయడంతో స్వేదం చిందించి పండించిన ధాన్యం రాశులు కళ్ల ముందే తడిసిపోతుంటే ఆ దృశ్యాలు చూసి కర్షకులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు జిల్లావ్యాప్తంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చిన కర్షకులు చెప్పనలవికాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పగలు రాత్రి కష్టపడి సాధించిన దిగుబడులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. కల్లాల వద్ద, రోడ్ల పక్కన కుప్పలు పోసిన ధాన్యం వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. రోడ్లపైనే వరి కుప్పలు భారీగా పేరుకుపోవడంతో అటు వాహనదారులకు సైతం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. గత రెండు మూడు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని సాత్నాల, బేలా, జైనథ్, భోరజ్ మండలాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మార్కెట్ కేంద్రాల వద్ద ఆరుబయట నిల్వ ఉంచిన ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు వాగుల్లా ప్రవహించడంతో వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ముఖ్యంగా తాంసి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ ఆరబోసిన జొన్న పంటతో, నిస్సహాయ స్థితిలో ఉన్న రైతులతో కిటకిటలాడుతోంది. కంటికి రెప్పలా కాపాడుకున్న జొన్న కుప్పలు అడపాదడపా కురుస్తున్న వానలకు తడిసిపోతుండటంతో వాటిని పదేపదే ఎండబెట్టుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తూ అలిసిపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడానికి ప్రధానంగా గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరత కారణమని స్పష్టమవుతోంది. నిండిన బస్తాలను తరలించేందుకు లారీలు సకాలంలో రాకపోవడం, తూకాలు వేసేందుకు తగినంత మంది కూలీలు దొరకకపోవడంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం పదిహేను ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు.. ఇప్పటి వరకు సుమారు రెండు లక్షల క్వింటాళ్ల వరిని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకపోవడంతో వారం రోజులు గడిచినా రైతుల నిరీక్షణ యథాతథంగా కొనసాగుతూనే ఉంది. బస్తాల కొరత అన్నదాతల పాలిట పెను శాపంగా మారింది. క్షణం క్షణం మారుతున్న వాతావరణ పరిస్థితులు, అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతుల సహనాన్ని తీవ్రంగా పరీక్షిస్తున్నాయి. పగలు ఎండకు ఎండుతూ, రాత్రి వానకు తడుస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్న కర్షకులు చివరికి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. వాన ఎప్పుడు ముంచుకొస్తుందో, గాలి దుమారం ఎప్పుడు కమ్ముకొస్తుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించాలని వారు వేడుకుంటున్నారు. లారీలు, గోనెసంచులు తగినన్ని అందుబాటులో ఉంచి, నిబంధనలు సడలించి తడిసిన పంటను సైతం వెంటనే కొనుగోలు చేసి తమను తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# బంగ్లాదేశ్‌కు లక్షల మంది చొరబాటుదారులు

## బెంగాల్ నుంచి వెళ్లిపోతున్న అక్రమదారులు

**సోనార్‌పూర్, జూన్ 2(ఆర్‌ఎన్‌ఎ): బంగ్లాదేశ్** నుంచి మన దేశంలోకి అక్రమంగా వలస వచ్చిన వారు తిరిగి వెళ్లడంపై దేశవ్యాప్తంగా భిన్నమైన చర్చ జరుగుతోంది. పాతికేళ్లకిందట వచ్చి ఇక్కడే కుటుంబాలను ఏర్పాటు చేసుకున్న వారిపై సానుభూతి చూపించాలని కొంత మంది అంటున్నారు. అయితే వారిని వెనక్కి పంపేయాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. బంగ్లాదేశ్ ఏర్పడిన 1971 యుద్ధం తర్వాత మొదలైన వలసల పరంపర నేటికీ ఆగలేదు. వివిధ ప్రభుత్వ నివేదికలు . అంతర్గత విశ్లేషణల ప్రకారం, భారతదేశంలో ప్రస్తుతం సుమారు 1.5 కోట్ల నుండి 2 కోట్ల మంది అక్రమ బంగ్లాదేశ్ పౌరులు నివసిస్తున్నారని అంచనా. కేవలం పశ్చిమ బెంగాల్‌లోనే ఏటా లక్షలాది మంది సరిహద్దులు దాటుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దశాబ్దాల క్రితం వచ్చిన వారు ఇక్కడి స్థానిక రాజకీయ అండదండలతో రేషన్ కార్డులు, ఓటర్ ఐడీలు, ఆధార్ కార్డులు వంటి ఫోర్జరీ పత్రాలు సృష్టించుకుని భారతీయ పౌరులుగా చలామణి అవుతుండటం ఇప్పుడు అసలు చిక్కుగా మారింది. ఇంత పెద్ద ఎత్తున చొరబాట్లు జరుగుతున్నా ఇన్నాళ్లూ ఎందుకు ఉపేక్షించారన్న దానికి ప్రధాన కారణం ఓటు బ్యాంక్ రాజకీయం. సరిహద్దు రాష్ట్రాల్లోని కొన్ని రాజకీయ పార్టీలు ఈ చొరబాటుదారులను తమ శాశ్వత ఓటు బ్యాంకులుగా మార్చుకోవడానికి వారికి రక్షణ కల్పించడమే కాకుండా, భారతీయ గుర్తింపు పత్రాలు లభించేలా సహకరించాయి. 4,096 కిలోమీటర్ల పొడవైన భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులో చాలా ప్రాంతం నదీ తీరాలు, చిత్తడి నేలలు కావడం కూడా చొరబాటుదారులకు వరంగా మారింది. ఆర్థిక ఇబ్బందులు, మతపరమైన వేధింపులు , మెరుగైన ఉపాధి కోసం బంగ్లాదేశీయులు భారత్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. మన దేశంలోని వనరులు మన పౌరులకే సరిపోని తరుణంలో, కోట్లాది మంది అక్రమ వలసదారులకు ఉచిత రేషన్, వైద్యం, విద్య, గృహనిర్మాణ పథకాలు కల్పించడం దేశ ఆర్థిక వ్యవస్థకు పెను భారం. సామాన్య భారతీయుడు చెల్లించే పన్నుల ద్వారా లభించే సంక్షేమ ఫలాలు చొరబాటుదారుల పాలవ్వడం ప్రజాస్వామ్య విరుద్ధమనే వాదన ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, అస్సాం వంటి రాష్ట్రాల్లో జనాభా మార్పిడి జరిగి, స్థానిక భూమిపుత్రులు మైనారిటీలుగా మారుతున్నారనే ఆందోళన పెరుగుతోంది. మానవతా దృక్పథం పేరుతో సానుభూతి చూపే వారు.. వీరు పాతికేళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నారని, వారి పిల్లలు ఇక్కడే పుట్టారని వాదిస్తున్నారు. అయితే, చట్టపరంగా చూస్తే అక్రమ ప్రవేశం ఎప్పటికీ అక్రమమే అవుతుంది. అక్రమంగా వచ్చిన వారు మన దేశం పట్ల విధేయులుగా ఉంటారని గ్యారెంటీ లేదు. దేశ భద్రతా కోణంలో చూస్తే, ఉగ్రవాద మూలాలున్న శక్తులు ఈ చొరబాటుదారుల ముసుగులో దేశంలోకి ప్రవేశించే ప్రమాదం ఉంది. జాతీయ భద్రత, పౌరుల ప్రయోజనాల ముందు వ్యక్తిగత సానుభూతికి తావు లేదని ఢిల్లీ పెద్దలు డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్ విధానాన్ని వేగవంతం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన హోల్డింగ్ సెంటర్ల ఏర్పాటు చేయడంతో బంగ్లాదేశీయులు.. స్వదేశానికి వెళ్లిపోతున్నారు.

# ఐరాస సంస్కరణల్లో సభ్య దేశాలు కీలకం

### సభ్య దేశాల ప్రాధాన్యత, పారదర్శకత అవసరం
### ఐరాసాలో భారత శాశ్వత ప్రతినిధి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్2(ఆర్‌ఎన్‌ఎ):** ఐక్యరాజ్యసమితి చేపడుతున్న సంస్కరణల సందర్భంగా సభ్య దేశాల ప్రాధాన్యతలకు అత్యున్నత స్థానం కల్పించాలని భారత్ స్పష్టం చేసింది. ప్రపంచ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆ దేశాల జాతీయ యాజమాన్యాలే కేంద్రబిందువుగా కొనసాగాలని ఐరాసాలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు. ఐరాస ఆర్థిక, సామాజిక మండలి (ఈసీఓఎస్?ఓసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యకలాపాల విభాగ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఐరాస డిప్యూటీ సెక్రటరీ, యునైటెడ్ నేషన్స్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గ్రూప్ చైర్ అమీనా జె. మహమ్మద్‌తో చర్చలు జరిపినట్లు హరీశ్ తెలిపారు. ఐరాస కార్యకలాపాల్లో అభివృద్ధి విభాగానికి ఉన్న ప్రాధాన్యతను కొనసాగించాలని పర్వతనేని హరీశ్ కోరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆయా దేశాల అవసరాలు, ప్రాధాన్యతలు, విధానాల ఆధారంగానే అమలు కావాలని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే వాటి రూపకల్పన, అమలులో సభ్య దేశాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అందుకే సభ్య దేశాల జాతీయ భావనను ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచకూడదని స్పష్టం చేశారు. ఇక ఐరాస రెసిడెంట్ కోఆర్డినేటర్ వ్యవస్థలో చేపట్టే మార్పులు, సంస్కరణలు సభ్య దేశాల అభివృద్ధి లక్ష్యాలకు మరింత సహకరించేలా ఉండాలని పర్వతనేని హరీశ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కొనసాగుతున్న చర్చలు అభివృద్ధి కార్యక్రమాల సామర్థ్యాన్ని పెంచే దిశగా సాగాలని సూచించారు. ఏమైనా పునర్?వ్యవస్థీకరణలు చేపట్టినా అవి దేశాలకు అందించే అభివృద్ధి సహాయాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అలాగే కార్యక్రమాల అమల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉండాలని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు. రెసిడెంట్ కోఆర్డినేటర్ వ్యవస్థ భవిష్యత్ నిధుల సమీకరణ, పాలన విధానాలపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత అవసరమని తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా సభ్య దేశాలకు ఎంత మేర ప్రయోజనం కలుగుతోందో సమగ్రంగా అంచనా వేయాలని సూచించింది. అభివృద్ధి కార్యక్రమాలపై వాస్తవ ప్రభావాన్ని విశ్లేషించిన తర్వాతే భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవాలని భారత్ కోరింది. 1948 నుంచి ఐరాస శాంతి భద్రతా కార్యక్రమాల్లో భారత్ కీలక భాగస్వామిగా కొనసాగుతోందని శాశ్వత మిషన్ తెలిపింది. ఇప్పటివరకు 50కి పైగా ఐరాస శాంతి మిషన్లకు దాదాపు మూడు లక్షల మంది భారత సైనికులను పంపిందని పేర్కొంది. అంతర్జాతీయ శాంతి, భద్రతల పరిరక్షణ కోసం 184 మంది భారతీయ శాంతి భద్రతా సిబ్బంది అత్యున్నత త్యాగం చేసినట్లు భారత శాశ్వత మిషన్ వెల్లడించింది. ఈ సందర్భంగా 2025 సంవత్సరానికి గాను 'మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు' అందుకున్న మేజర్ అభిలాష బరాక్‌ను కూడా ఐరాస సత్కరించింది.

# సీబీఎస్‌ఈ అన్ స్క్రీన్ మార్కింగ్ వివాదం

## నివేదిక కోరిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ,జూన్2(ఆర్‌ఎన్‌ఎ):** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆన్-స్క్రీన్ మార్కింగ్ కు సంబంధించిన వివాదం మరింత ముదురుతోంది. కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించిన విధానంపై సీబీఎస్‌ఈ నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పూర్తి నివేదిక కోరింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. కోఎంప్ట్ కు కాంట్రాక్టును కేటాయించేటప్పుడు అనుసరించిన విధానాలు, నిర్ణయం తీసుకునే పక్రియలో పాల్గొన్న అధికారులతో సహా, టెండర్ పక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీబీఎస్‌ఈని మంత్రిత్వ శాఖ కోరింది. తొలిసారిగా అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వేల ఫిర్యాదులు వచ్చాయి. కొన్ని సమాధాన పత్రాలు సరిగా స్కాన్ కాకపోవడం, పేజీలు కనిపించకపోవడం, మార్కుల లెక్కల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని వేల జవాబు పత్రాలను తిరిగి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి వచ్చింది . వివాదం రాజకీయ రంగు కూడా పులుముకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు (అఃనాఇ బిఱనిటఱస ఇనీనిబిసనీలఱసబా). ఓఎస్‌ఎమ్ టెండర్ పక్రియలో మార్పులు చేసి కోఎంప్ట్‌కు అనుకూలంగా నిబంధనలను సడలించారని ఆరోపించారు. టెండర్ నిబంధనల్లో పలు మార్పులు జరిగాయని, దీంతో సంస్థకు అర్హత లభించిందని ఆయన పేర్కొన్నారు. సీబీఎస్‌ఈ ఈ ఆరోపణలను ఖండించింది. అన్ని నిబంధనలను అనుసరించే కాంట్రాక్ట్ కేటాయించామని, ఎలాంటి అవకతవకలూ జరగలేదని పేర్కొంది. ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ అంతర్గత విచారణకు ఆదేశించింది.

# తెలంగాణను అప్పుల పాలు చేసిన బిఆర్‌ఎస్

## ఆవిర్భావ వేడుకల్లో మంత్రి వివేక విమర్శలు

**మెదక్,జూన్2(ఆర్‌ఎన్‌ఎ):** జిల్లాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న శంకరంపేట్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి అమర వీరుల స్తూపం దగ్గర నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు అమరవీరుల గుర్తు చేసుకుంటూ ప్రదదర్శించిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టాన్ని బీఆర్ ఎస్ పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో రాష్టాన్ని అప్పుల పాలు జేశారని అన్నారు. కమిషన్ల కోసమే లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని విమర్శించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవం సంబురాలు ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి జెండావిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అంతకు ముందు గన్ పార్కు దగ్గర అమర వీరుల స్తూపానికి నివాళులర్పించారు సీఎం రేవంత్ రెడ్డి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో? మంత్రులు, అధికారులు, ప్రజలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ ఆటాపాటలతో సంబురాలను జరుపుకున్నారు.

# పవన్ కల్యాణ్ ఖబడ్దార్.. తాట తీస్తా


## ఎమ్మెల్యే మందుల సామేల్

**హైదరాబాద్, జూన్ 2(ఆర్‌ఎన్‌ఎ):** తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆంధ్రా నేతల పెత్తనమేంటి? ఇంకా మీరు పెత్తనం చలాయించాలని చూస్తే మేం చేతగాని వాళ్లమా?' అని ఆయన పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పవన్ కల్యాణ్‌ను 'ఖబడ్దార్.. తాట తీస్తా' అంటూ మండిపడ్డారు. 'దోచుకోని దాచుకున్నది సరిపోలేదా?' అంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

# భారత్‌లో ఎబోలా టెన్షన్..

## ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి... అప్రమత్తమైన భారత ప్రభుత్వం

**న్యూఢిల్లీ,జూన్2(ఆర్‌ఎన్‌ఎ):** కొంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్'గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.



దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు.గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# పురుషులలో వక్షోజాలు కలిగేలా చేసే ఆహారాలు



కొంతమంది పురుషులు స్త్రీల లాగానే రొమ్మును కలిగి ఉంటారు. వీటికి గల కారణాలు మరియు కలిగేలా చేసే ఆహర పదార్థాల గురించి ఇక్కడ తెలుపబడింది.

**గైనేకోమాస్టియా**

పురుషులు ఎక్కువగా పెద్ద పెద్ద కండలు మరియు విశాలమైన భుజస్కందాలు కలిగి ఉంటారు కానీ కొంత మంది పురుషులలో ఛాతి చూడటానికి అసహ్యంగా ఉంటుంది. ఇలాంటి వారి ఛాతి చూడటానికి అమ్మాయిల రొమ్ము లేదా వక్షోజాలు లేదా స్తనాలను వలే ఉంటాయి. వైద్యపరంగా దీనిని "గైనేకోమాస్టియా" గా పేర్కొంటారు, సాధారణంగా ఈస్ట్రోజెన్ అధిక స్థాయిలకు చేరటం వలన ఈ పరిస్థితి కలుగుతుంది. కానీ, ఈ హార్మోన్ స్థాయిలను పెంచే ఆహార పదార్థాలను తినటం వలన కూడా ఈ పరిస్థితి ఏర్పడవచ్చు. అవేంటో మీరే చూడండి.

**చికెన్ సూప్**

ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు, ముఖ్యంగా చికెన్ సూప్ థాలేట్స్ లను కలిగి ఉంటుంది. ఈ థాలేట్ లు ప్లాస్టిక్ సాఫ్ట్నర్స్ వలే ఉండి, ఈస్ట్రోజెన్ హార్మోన్ వలే పని చేస్తాయి. ఫలితంగా గైనేకోమాస్టియా కలిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి. "ఎన్విరాన్మెంటల్ వర్కింగ్ గ్రూప్" వారు క్యాన్డ్ ఆహార పదార్థాలపై నూతన పరిశోధనలు జరిపి, చికెన్ సూప్, శిశువు సూత్రం, రావియోలీ, బీన్స్ మరియు ట్యూనా వంటి ఆహార పదార్థాలు అధిక మొత్తంలో థాలేట్స్ లను కలిగి ఉంటాయని తెలిపారు.

**పెస్టిసైడ్ లను కలిగి ఉండే సముద్రపు ఆహారాలు**

మనం తినే ఆహార పదార్థాలలో అధిక మొత్తంలో పెస్టిసైడ్ కలవటం వలన కూడా గ్కైనేకోమాస్టియా కలుగుతుంది. సగటున ఒక రోజు, ఒక వ్యక్తి ఆహార పదార్థాల ద్వారా 10 నుండి 13 రకాల పెస్టిసైడ్ లకు బహిర్గతం అవటం వలన అతడు/ఆమెలో ఉండే వినాళగ్రంధుల నుండి వెలువడే హార్మోన్ లు అసమతుల్యతలకు గురవుతాయి. రొయ్యలు మరియు చేపల వంటి సముద్రపు ఆహర పదార్థాలు అధిక మొత్తంలో పెస్టిసైడ్ లను కలిగి ఉండి, గైనేకోమాస్టియాకు గురి చేస్తాయి.

**బెర్రీలు**

చాలా రకాల పండ్లు ముఖ్యంగా బెర్రీ వంటి తినదగిన పండ్లు ఈస్ట్రోజెన్ వలే ప్రవర్తించే పెస్టిసైడ్ లతో కలుషితం చెంది ఉంటాయి. కావున, స్ట్రాబెర్రీ, పీచెస్, ఆపిల్, చెర్రీ మరియు కాలే వంటి పండ్లు పురుషులలో వక్షోజాలు ఏర్పడేలా చేస్తాయి.

**సూపర్ మార్కెట్లో లభించే మాంసం, చీస్**

సూపర్ మార్కెట్లలో మాంసం మరియు చీస్ లను పాలీ విన్కెల్ క్లోర్కెడ్ (పివిసి) లతో తయారు చేసిన వ్రాప్ లేదా కవర్ లతో కప్పి ఉంచుతారు, ఇవి హార్మోన్ ల స్థాయిలలో తారతమ్యాలు కలిగిస్తాయి. కావున సూపర్ మార్కెట్లలో మాంసాన్ని కొనుగోలు చేయకుండా, తాజాగా లభించే మాంసపు మార్కట్లలో కొనండి.



**ఫాటీ ఆహార పదార్థాలు**

అధిక మొత్తంలో కొవ్వు గల ఆహార పదార్థాలు, పెస్టిసైడ్ లతో కలుషితం చెందిన ఆహర పదార్థాలు, థాలేట్ లను కలిగి ఉండేవి సాధారణంగా పురుషులలో వక్షోజాలను కలిగించటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ ఆహార పదార్థాల వలన ఊబకాయంతో పాటూ పురుషులలో వక్షోజాలు కలగవచ్చు

# జీడిపప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు

జీడిపప్పు, వెన్న లాంటి రుచిని కలిగి ఉండే గింజల రకానికి చెందినదిగా ఉంటుంది. భారతదేశంలో జీడిపప్పును, నల్ల ఉప్పుతో కలిపి స్నాక్స్ వలె తీసుకునే అలవాటు ఉంటుంది. జీడిపప్పు దట్టమైన పోషకాలతో కూడుకుని, అనేక ఆరోగ్య ప్రయోజనాల గనిగా ఉంటుంది. జీడిపప్పు స్వీట్ ఫ్లేవర్ను కూడుకుని, స్థిరమైన సున్నితత్వాన్ని కలిగి ఉంటుంది. ఇవి వైవిధ్యమైన గింజలుగా చెప్పబడుతాయి. ఎందుకంటే వీటిని పచ్చిగా లేదా కాల్చి, ఉప్పును జోడించి, లేదా ఉప్పు జోడించకుండా, ఏరూపంలోనైనా తీసుకోవచ్చు. అంతేకాకుండా, జీడిపప్పుతో పాలు, సోర్ క్రీమ్, జీడిపప్పు వెన్న, మరియు క్రీమ్ సాస్ వంటి ఇతర డైరీ ప్రత్యామ్నాయాలను తయారుచేయడానికి కూడా ఈ గింజలను వినియోగించడం జరుగుతుంది. ఔషధ మరియు పారిశ్రామిక ఉపయోగాలకు వినియోగించే జీడిపప్పు మొక్కల భాగాలు, ఈ క్రింది విధంగా ఉన్నాయి : జీడిపప్పు చెట్టు (ముంతమామిడి చెట్టుగా వ్యవహరించడం జరుగుతుంది) బెరడు మరియు ఆకు – వీటిని డయేరియా మరియు వంటి నొప్పుల చికిత్సలో ఉపయోగించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రత్యేకించి, ముంతమామిడి ఆకుసారాన్ని రక్తంలోని చక్కెరలను తగ్గించడానికి, మరియు బెరడును నోటి పూతల చికిత్సలో ఉపయోగించడం జరుగుతుంది. జీడిపప్పు పెంకులోని ద్రవం – దీనిలో ఔషధ మరియు యాంటీ బయాటిక్ గుణాలు అధికంగా ఉంటాయి. మరియు కుష్టు(లెప్రసీ), మొలలు, స్కర్వీ, గొంతు అల్సర్లు, మరియు తామర వంటి చికిత్సలో ఉపయోగించడం జరుగుతుంది. జీడిపప్పు విత్తనాలు మరియు కాండం – పగిలిన మడమలను నయం చేయడానికి జీడిపప్పు విత్తనాల నూనెను విరివిగా వాడడం జరుగుతుంది. జీడిమామిడి కాండం నుంచి సేకరించిన గమ్ ను పుస్తకాలకు, చెక్కకు వార్నిష్ గా వినియోగిస్తారు. ముంత మామిడి పండు – ఇది యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను అత్యధికంగా కలిగి ఉండే పండ్లుగా ఉంటాయి. మరియు కడుపులో అల్సర్ల చికిత్సలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముంత మామిడి పండు నుండి సేకరించిన రసాన్ని స్కర్వీ చికిత్సలో వాడడం జరుగుతుంది. జీడిపప్పులోని పోషక విలువలు : 100 గ్రాముల పచ్చి జీడిపప్పులో 5.20 గ్రాముల నీరు, 553 కిలో కాలరీల శక్తి ఉంటాయి. జీడిపప్పులో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు:

**బరువు నిర్వహణలో సహాయం** : ఒక అధ్యయనం ప్రకారం, అరుదుగా గింజలను తీసుకునే మహిళలు, వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు గింజలను తీసుకునే మహిళల కంటే ఎక్కువ బరువును కలిగి ఉన్నట్లుగా తేలింది. మీరు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి ఒక క్రమప్రాతిపదికన గింజలను తీసుకోవడం ఉత్తమంగా సహాయపడగలదని మరొక అధ్యయనంలో కూడా తేలింది. ఎందుకంటే అవి మీ పొట్టను నిండుగా ఉంచి, శరీరంలో వేడి ఉత్పత్తికి దోహదం చేయగలవని చెప్పబడుతుంది. క్రమంగా జీవక్రియల వేగం పెరుగుతుంది.

**గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో** : జీడిపప్పులో మోనోశాచ్యురేటెడ్ కొవ్వులు మరియు పాలీశాచ్యురేటెడ్ కొవ్వులు రెండూ ఎక్కువగానే ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్ల స్థాయిలను తగ్గించడానికి మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి సహాయపడతాయి. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు, కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ గింజలు కూడా మెగ్నీషియం యొక్క ఘనమైన వనరుగా చెప్పబడుతుంది. ఇది గుండె కండరాలను రిలాక్స్ చేస్తుంది మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో** : ఎముకలు మరియు దంతాల ఆరోగ్యవంతమైన అభివ ృద్ధి కొరకు జీడిపప్పులోని మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాల్షియం మరియు విటమిన్ కె లు అత్యావశ్యకంగా ఉంటాయి. ఎముకల నిర్మాణంలో మెగ్నీషియం కూడా ప్రధానపాత్రను పోషిస్తుంది, ఎందుకంటే ఇది ఎముకలలోని కాల్షియం శోషణలో సహకరిస్తాయి. క్రమంగా ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని



తగ్గిస్తుంది.

**మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తాయి** : జీడిపప్పు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదిగా సూచించడం జరుగుతుంది. జీడిపప్పు మొక్క భాగాలలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయని, జీడిపప్పు విత్తనాల సారం ఇన్సులిన్ రెసిస్టెన్స్, మరియు గ్లూకోజ్ క్రమబద్ధీకరణతో ముడిపడివుందని ఒక అధ్యయనంలో కూడా తేలింది.

**క్యాన్సర్ను నివారిస్తుంది** : జీడిపప్పుతో సహా ఇతర చెట్టు కాయలను తరచూ తీసుకోవడం మూలంగా కేన్సర్ వచ్చే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పబడుతుంది. ఎందుకంటే, ఇవి టోకోఫెరాల్స్, అనాసార్డిక్ ఆమ్లాలు, కార్డానోల్స్, కార్డోల్స్ వంటి ఫినోలిక్ సమ్మేళనాల వంటి అనామ్లజనకాలకు మంచి వనరుగా ఉంటాయి, ఇవి జీడిపప్పు యొక్క కంకులలో నిల్వ చేయబడతాయి. ఈ అనామ్లజనకాలు ఆక్సిడేటివ్ ఒత్తిడికి కారణమయ్యే ఫ్రీ రాడికల్ నష్టం నుండి శరీర కణాలను రక్షిస్తాయి. ఈ ఆక్సిడేటటివ్ స్ట్రెస్ అనునది, కణ ఉత్పరివర్తనం, డిఎన్ఏ నష్టం,కేన్సర్ కణితి ఏర్పడటానికి దారితీస్తుంది.

**మెదడు పనితీరుకు సహాయకంగా ..** జీడిపప్పులోని న్యూరోట్రాన్స్మిటర్లు, సినాప్టిక్ ట్రాన్స్ మిషన్ మరియు మెదడు ద్రవాల (మెంబ్రేన్ ఫ్లూయిడ్స్) ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడం ద్వారా ఆరోగ్యకరమైన మెదడు పనితీరుకు, మరియు పలు మెదడు ప్రక్రియలకు మద్దతును ఇవ్వగలుగుతుంది. అంతేకాకుండా జీడిపప్పులో ఆరోగ్యకర కొవ్వులు సమృద్ధిగా ఉంటాయి. అధిక గింజలను తీసుకోవడం అనేది మహిళల్లో మరింత మెరుగ్గా, మేధోపరంగా ముడిపడి ఉన్నదని ఒక అధ్యయనం తెలియజేస్తుంది

**పిత్తాశయ రాళ్లను నివారిస్తుంది** : అధిక కొలెస్ట్రాల్ కారణంగా పిత్తాశయంలో రాళ్ళు ఏర్పడడం జరుగుతుంటుంది. ఈ సమస్య తలెత్తినప్పుడు, జీడిపప్పులను తరచుగా సేవించడం మూలంగా పిత్తాశయంలో రాళ్ళు ఏర్పడే ప్రమాదాన్ని తక్కువ చేస్తుందని చెప్పబడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, జీడిపప్పు వినియోగం మహిళల్లో కోలెసిస్టెక్టమీ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది** : జీడిపప్పులో గణనీయమైన మొత్తంలో ఐరన్ ఉంటుంది. ఇది ఎర్ర రక్తకణాలు ఏర్పడటానికి కీలకంగా ఉండడమే కాకుండా, అనీమియా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. నరాలు, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే ఐరన్ కూడా అవసరంగా ఉంటుంది.

**కంటి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది** : జీడిపప్పులో ల్యూటీన్ మరియు జీయాక్సాంథానిన్ అధికంగా ఉంటాయి, ఈ రెండు సమ్మేళనాలు ఫ్రీరాడికల్స్ మూలంగా కళ్ళకు తలెత్తే, సెల్యులర్ డ్యామేజ్ నిరోధిస్తుంది. సెల్యులర్ డామేజ్ అనునది మాక్యులర్ డీజనరేషన్ మరియు కంటిశుక్లాల వంటి కంటి వ్యాధులకు దారితీస్తుంది.

**ఆరోగ్యకరమైన చర్మాన్ని నిర్వహించడానికి ఉత్తమంగా సహాయపడుతుంది** : చర్మం ఆరోగ్యవంతంగా ఉండటానికి మరియు అకాల వ ృద్ధాప్య చాయలను నిరోధించడానికి అవసరమైన ఆరోగ్యవంతమైన కొవ్వులను శరీరానికి అందివ్వడంలో జీడిపప్పు చక్కటి వనరుగా పనిచేస్తుంది. దీనిలో కనిపించే యాంటీ ఆక్సిడెంట్, విటమిన్స్ చర్మం సాగుదలను మరియు స్థితిస్థాపకతను మెరుగుపరుస్తాయని చెప్పబడుతుంది.

# ఎపిలో పెన్షన్లు 4వేలకు పెంపు

**చంద్రబాబు వల్లనే ఇది సాధ్యమయ్యింది**

**పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**

**విజయవాడ,జూన్2(ఆర్ఎన్ఎ):** ఆంధ్రప్రదేశ్లో పింఛన్లను రూ.4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. 2024 ఎన్నికల హామీ మేరకు సూపర్ సిక్స్లో భాగంగా పింఛన్లను రూ.4 వేలకు పెంచారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నగదు అందిస్తూ వృద్ధులకు సీఎం చంద్రబాబు తోడుగా ఉంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 64 లక్షల మందికి పైగా పింఛన్లు అందుకుంటున్నారని ఎమ్మెల్సీ అనురాధ తెలిపారు. కృష్ణా జిల్లా పోరంకి సుగాలి కాలనీలో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్తో కలిసి లబ్దిదారులకు వృద్ధాప్య పింఛన్లను ఎమ్మెల్సీ అనురాధ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీలోని వృద్ధులను ఆమె ఆప్యాయంగా పలకరించారు. ఏపీలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని వారికి వివరించారు. పెన్షన్ల పంపిణీ సమయంలో గత ప్రభుత్వంపై ఎమ్మెల్సీ విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెంచడానికి గొడ్డలి పార్టీ ఐదేళ్ల సమయం తీసుకుందని ఎద్దేవా చేశారు. వృద్ధులను పట్టించుకునే అలవాటు ఆ పార్టీకి లేదని విమర్శించారు. పీ బ్జడెట్ అనుకూలించకపోయినా సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పెన్షన్ను రూ.4 వేలు చేశారని ఎమ్మెల్సీ ప్రశంసించారు. అలాగే వికలాంగులకు రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో ఏపీ అభివృద్ధి వైపు పయనిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా పెనమలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న బోడె ప్రసాద్ను ఎమ్మెల్సీ అనురాధ అభినందించారు.

# మారేడుపల్లిలో యువకుడి దారుణ హత్య

**హైదరాబాద్,జూన్2(ఆర్ఎన్ఎ):** సికింద్రాబాద్ పరిధి మారేడుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో దారుణ హత్య జరిగింది. శ్రావణ్ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన మద్యం మత్తులో జరిగిన ఘర్షణగా పోలీసులు చెప్పారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రావణ్ తన స్నేహితులతో కలిసి ఆదివారం రాత్రి మద్యం తాగాడు. అయితే నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ విషయంలో వారు ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న మరో యువకుడు కత్తితో శ్రావణ్పై దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శ్రావణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు

# ఉద్యోగుల పదవీ విరమణ 62 ఏళ్లకు పెంపు

**దస్త్రంపై సంతకం చేసిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,జూన్2(ఆర్ఎన్ఎ):** రాష్ట్రంలో15 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల, సొసైటీ పాఠశాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు రంగం సిద్ధమైంది. అందుకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. త్వరలోనే క్యాబినెట్కు పంపే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది ఉద్యోగులకి ఊరట లభించిందని ఆయా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్తోపాటు అధికారులకు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ప్రశాంతంగా ఉండటం ఇష్టం లేదా పవన్

**తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**హైదరాబాద్, జూన్ 2(ఆర్ఎన్ఎ):** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న హైదరాబాద్లో జనసేన పార్టీ కార్యక్రమం నిర్వహించాలన్న నిర్ణయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్య ద్వారా తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైన రోజున సభ పెట్టడం ద్వారా పవన్ కల్యాణ్ ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు. తెలంగాణ ప్రశాంతంగా ఉండటం పవన్కు ఇష్టం లేదా అని ఆయన ప్రశ్నించారు. జనసేన తలపెట్టిన కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు.

# మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

**ఇప్పటికే 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ.... రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేట,జూన్2(ఆర్ఎన్ఎ):** వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు



నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. యాసంగిలో మొత్తం భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# టోల్ఫ్రీ నంబర్లతోనూ యూరియా బుకింగ్!

**యాప్ వినియోగంలో రైతుల ఇబ్బందులు**

హైదరాబాద్, జూన్ 2(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలో యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, రైతులకు సులభంగా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న మొబైల్ యాప్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన ప్రభుత్వం, కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించింది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తక్కువగా ఉన్న రైతులకు ఈ మార్పులు ఎంతో ఉపయోగపడనున్నాయి. యూరియా కోసం ముందస్తు బుకింగ్ తప్పనిసరి చేసిన తర్వాత రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకోవాల్సి వస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు స్మార్ట్ఫోన్ వినియోగం, యాప్ డౌన్లోడ్ చేయడం, రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం వంటి అంశాలు కష్టంగా మారాయి. సాంకేతిక సమస్యలు, ఇంటర్నెట్ లభ్యత లేకపోవడం వంటి కారణాలతో అనేక మంది రైతులు యూరియా బుకింగ్ చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.రైతుల సౌలభ్యం కోసం "యూరియా యాప్ టెలి సర్వీసెస్" పేరిట రెండు టోల్ఫ్రీ నంబర్లను ఏర్పాటు చేయనున్నారు. యాప్లో బుకింగ్ చేసుకోలేని రైతులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి ఈ టోల్ఫ్రీ నంబర్లకు కాల్ చేసి యూరియా అవసరాన్ని నమోదు చేసుకోవచ్చు. రైతులు అందించిన వివరాలను అధికారులు నమోదు చేసి యాప్తో అనుసంధానం చేస్తారు. అనంతరం బుకింగ్ పూర్తైన సమాచారం రైతులకు తిరిగి ఫోన్ ద్వారా తెలియజేస్తారు. దీంతో యాప్ వినియోగం రాని రైతులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా బుక్ చేసుకునే అవకాశం పొందుతారు.టోల్ఫ్రీ సేవలతో పాటు మీసేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలు విస్తృతంగా ఉండటంతో రైతులు సులభంగా అక్కడికి వెళ్లి తమ అవసరాలను నమోదు చేసుకోవచ్చు. దీంతో డిజిటల్ పరిజ్ఞానం లేని రైతులు కూడా వ్యవస్థలో భాగస్వాములు కావడానికి అవకాశం లభిస్తుంది. రైతులకు అందుబాటులో ఉన్న సేవలను మరింత విస్తరించడం ద్వారా ఎరువుల పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటివరకు ఎరువుల నిల్వలు వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ ముందుగా డీలర్లకు సమాచారం అందించేది. అయితే కొందరు డీలర్లు ఈ సమాచారాన్ని తమకు సన్నిహితులైన వ్యక్తులకు ముందుగానే తెలియజేయడం వల్ల వారు ఇతర రైతుల కంటే ముందుగా బుకింగ్ చేసుకొని యూరియా పొందుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సాధారణ రైతులు నష్టపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి.ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇకపై ఎరువుల నిల్వల సమాచారం ముందుగా డీలర్లకు మాత్రమే ఇవ్వకుండా, యాప్ ద్వారా రైతులు, డీలర్లకు ఒకేసారి పంపించనుంది. దీంతో అందరికీ సమాన అవకాశాలు లభించడంతో పాటు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.యూరియా బుకింగ్ వ్యవస్థలో తీసుకొస్తున్న ఈ మార్పులు రైతులకు గణనీయమైన ఊరటనివ్వనున్నాయి.

టోల్ఫ్రీ నంబర్లు, మీసేవ కేంద్రాల ద్వారా బుకింగ్ సౌకర్యం కల్పించడం వల్ల సాంకేతిక ఇబ్బందులు తగ్గనున్నాయి. అదే సమయంలో ఎరువుల నిల్వల సమాచారాన్ని అందరికీ ఒకేసారి పంపించడం ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది. రైతులకు సమాన అవకాశాలు కల్పిస్తూ, యూరియా పంపిణీని మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ చర్యలు దోహదపడనున్నాయి.

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్ జూన్ 02 (నేటి మన దేశమ్ ప్రతినిధి).**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి,గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.రాష్ట్ర ప్రజలందరికీ,ముఖ్యంగా రైతు సోదరులకు ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తన్వీర్ అహ్మద్,పాలకవర్గ సభ్యులు,కార్యదర్శి గజానంద్,దడవాయి సంఘం అధ్యక్షులు శంకర్,సుదర్శన్,విజయ్,కమిషన్ ఏజెంట్ అధ్యక్షులు ప్రఫుల్ యాదవ్ రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-ఎస్పీ అఖిల్ మహాజన్.**



**ఆదిలాబాద్ జూన్ 02 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈరోజు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మరియు పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బంది సమక్షంలో పోలీసు గౌరవ వందనాల నడుమ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి,జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి రాష్ట్రావతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మొదటగా రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపి కృష్ణ ఆధ్వర్యంలోని బృందం జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించడం జరిగింది.మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలతో నివాళులర్పించి,పతాక ఆవిష్కరణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎందరో మంది ప్రాణ త్యాగాల నడుమ,ప్రతి ఒక్కరి కృషి వల్ల లభించిందని,సాధించిన తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు పి మౌనిక,బి సురేందర్ రావు,ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే,డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి,కమతం ఇంద్రవర్ధన్,ఇన్స్పెక్టర్లు బి సునీల్ కుమార్,కె నాగరాజు,కె ఫణిదర్,బి డి ప్రేమ్ కుమార్,రహీం పాషా,రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో,సూపరింటెంట్లు,సిబ్బంది,రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారులకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదు

**.ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**-తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయం**



**అదిలాబాద్ జూన్ 02 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలు,పోరాటాలు,వారి అంకితభావం అసాధారణమని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి వేలాది మంది ఉద్యమకారులు ఎన్నో కష్టాలు పడి,తమ జీవితాలను అర్పించారని గుర్తు చేశారు.ఉద్యమకారుల సమస్యలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తానని,వారికి గౌరవ వేతనాలు (పెన్షన్లు),ఇళ్ల స్థలాలు,ఇతర సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి సమాజం రుణపడి ఉందని,వారి సేవలను ఎప్పటికీ మరువలేమని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం

**డా.బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లోనే నడుస్తూ రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తున్నాం**

**రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్**

**ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





**జగిత్యాల,జూన్ 2(నేటి మన దేశమ్ (ప్రతినిధి)**::ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ఆన్నారు.మంగళవారంజిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ హాజరై ముందుగాపోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు.ఆనంతరం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా ప్రజలకుతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి సందేశం అందించారు.తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో, ప్రపంచ స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. ఆన్నారు.ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నామన్నారు .ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి సాధించడానికి, ప్రజలను భాగస్వాములుగా చేస్తూ ముందుకు సాగడానికి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రధాన ప్రాంతాలుగా గుర్తించామన్నారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింతగా చేరువ చేయాలనే సంకల్పంతో మార్చి 06,2026 నుంచి జూన్ 12, 2026 వరకు చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా జరుగుతోందన్నారు.గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకుపరిశుభ్రత,పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్,ఆరోగ్యం,రోడ్డు సేఫ్టీ,సంక్షేమం, పిల్లల భద్రత,డ్రగ్స్ కు నో,రైతు సంక్షేమం,విద్య,యువత- క్రీడలు,మహిళలు,పర్యావరణం వంటి పది అంశాలతో కూడిన ఈ కార్యక్రమాలను అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు ఋణాలను వడ్డీ లేకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతు ఒదన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 783 కోట్ల 70 లక్షల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, వడ్డీ మాఫీ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి 793 కోట్ల 74 లక్షల వడ్డీ మాఫీ నిధులను అందించడం జరిగింది. స్త్రీ నిధి సంస్థ ద్వారా మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరంలో 80 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది, స్వశక్తి సంఘాల సభ్యులతో బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ అద్దె ఒప్పందం, కోరుట్లలో పెట్రోల్ బంక్, సారంగాపూర్ మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నాయన్నారు. 2025-26 యాసంగి కాలానికి 141 కొనుగోళ్లు కేంద్రాల్లో 15 వేల 302 రైతుల నుండి వడ్లు కొనుగోలు చేసి 292 కోట్లు, రైతుల ఖాతాలో నేరుగా జమ చేశాం. ఒక లక్షా 18 వేల 448 యూనిఫాం లను కుట్టించే విధంగా ప్రణాళికలు చేయడం జరిగింది. 5 కోట్ల రూపాయల నిధులతో జిల్లా సమాఖ్య భవనం ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు.జిల్లాలో ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని 7 కోట్ల 69 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారు. 318 కోట్ల 99 లక్షల రూపాయల లబ్ధి పొందారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు 1 లక్ష 98 వేల 417 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగింది. దీనికి 23 కోట్ల 74లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు.గృహజ్యోతి200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తోంది. జిల్లాలో 2 లక్షల 10 వేల 376 సర్వీసులకు గాను 167 కోట్ల 11 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఇందిరా మహిళా శక్తి జిల్లాలో 381 వ్యక్తిగత యూనిట్లకు 13 కోట్ల 33 లక్షల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించగా, 376 మహిళా సంఘాల వ్యక్తిగత యూనిట్లకు ఈ ఏడాది 8 కోట్ల 75 లక్షల రుణాలను ఇప్పించడం జరిగింది. జిల్లాలోని (5) మున్సిపాలిటీలలో 17 వేల 903 వీధి వ్యాపారులను గుర్తించి, 13 వేల వీధి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా 36 కోట్ల 23 లక్షల రూపాయల రుణాలను మంజూరు చేశామన్నారు.మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ జిల్లాలో 1 వెయ్యి 65 అంగన్వాడి కేంద్రాల ద్వారా 11 వేల 758 మంది గర్భిణీ, బాలింతలకు, 30 వేల 282 టి.హెచ్.ఆర్. చిన్నారులకు, 14 వేల 102 మంది పిల్లలకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన పోషకాహారం అందజేస్తున్నామన్నారు.దివ్యాంగులకు రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు, ల్యాప్ టాప్ లు, బ్యాటరీ ఆపరేటెడ్ వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు, హైబ్రిడ్ వీల్ చైర్లు, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్ళు, వంద శాతం సబ్సిడీ, ఆర్థిక పునరావాస పథకం కింద 16 లక్షల 50 వేల రూపాయలు, వృద్ధుల సంక్షేమం కొరకు 50 పడకల ప్రభుత్వ వయోవృద్ధుల సదనాన్ని ఒక కోటి 25 లక్షల వ్యయంతో నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ప్రతి పేదవాడి కళ సొంత ఇల్లు. ఈ సొంత ఇంటి కళను సాకారం చేసేందుకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా, దరఖాస్తు చేసుకున్న 10 వేల 860 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే 7 వేల 745 ఇండ్ల నిర్మాణాలలో ఒక వెయ్యి 274 ఇండ్లు పూర్తి కాబడినవి. దీనికి గాను 202 కోట్ల 53 లక్షల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు.జిల్లాలో 45 వేల 617 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. 86వేల 24 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగింది. మొత్తంగా జిల్లాలో 3 లక్షల 52 వేల 72 కుటుంబాలకు గాను ఏప్రిల్, మే మరియు జూన్ మూడు నెలలకు కలిపి ఒకేసారి ఒక వెయ్యి 938 టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో యాసంగి సీజన్ 2025-26లో 444 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 97 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 55 వేల 141 రైతుల నుండి కొనుగోలు చేసి 745 కోట్ల 13 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో నేరుగా జమ చేశామన్నారు.రైతులను రాజును చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నాము. ఇందిరమ్మ రైతు భరోసా పథకం ద్వారా యాసంగి 2025-26 గాను 2 లక్షల 30 వేల 14 మంది రైతులకు 166 కోట్ల 16 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని,రైతు బీమా ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో మరణించిన రైతు కుటుంబాలకు 5 వేల 424 మంది 271 కోట్ల 2 లక్షల రూపాయల ఆర్థిక చేయూత కల్పించడం జరిగిందన్నారు.రైతులకు రైతు ముంగిట్లోకి వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుంది. ఇందుకు గాను జిల్లాలో ఎంపిక చేసిన 64 గ్రామాలలో ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు.2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ - ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలోనూతనంగా బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో జడ్పీ హెచ్ ఎస్ చిల్వకోడూర్,గొల్లపల్లి మండలంజడ్పీ హెచ్ ఎస్ అంతర్గాం, జగిత్యాల గ్రామీణ మండలం మరియు జడ్పీ హెచ్ ఎస్ సాతారం, మల్లాపూర్ మండలం ఎంపిక కాబడ్డాయిని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో మన విద్యార్థులకు బోధన అందించేందుకు జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలోయంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గాను ప్రతి నియోజకవర్గమునకు 200 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు.షెడ్యూల్డ్ కులాలు, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో వసతి గృహాలు నిర్వహిస్తున్నామని, అక్టోబర్-2024 నుండి విద్యార్థులకు 200 శాతం డైట్ చార్జీలు, 40 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచాం. మరియు కామన్ డైట్ మెనూ అమలు చేస్తున్నామన్నారు జిల్లాలో మైనారిటీ మహిళలకు 598 కుట్టుమిషన్లు, 150 మంది యువతకు స్కిల్ డెవలప్మెంట్ రేవంత్ అన్న క సహారా 15 మంది లబ్దిదారులకు 15 లక్షలు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా 76 మంది లబ్దిదారులకు 38 లక్షలు మంజూరు చేయడం జరిగినది. తుర్కాశ ముస్లిం వర్గానికి (145) మంది లబ్దిదారులకు 87 లక్షలు మైనారిటీ యువతకు ఈ-స్కూటర్ (51) లబ్దిదారులకు 76 లక్షల 50 వేల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూలులో (1 వెయ్యి 559) మైనారిటీ విదార్థులకు ప్రతి విద్యార్థికి ఒక లక్షా 25 వేలు, 2025-2026 విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.షాదీ ముబారక్ పథకం ద్వారా (556) లబ్దిదారులకు 5 కోట్ల 56 లక్షలు మంజూరు చేయడం జరిగినది. క్రిస్మస్ పండుగ కానుకగా 150 చర్చిలకు 45 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇప్పటి వరకు 5 వేల 56 ప్రసవాలు జరుగగా, అందులో 1 వెయ్యి 384 సాధారణ ప్రసవాలు, 3 వేల 672 సిజేరియన్ ప్రసవాలు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో 2025 -- 2026ఆర్థిక సంవత్సరంలో ఒక లక్షా 7 వేల 65 మందికి 49 కోట్ల 21 లక్షల విలువ చేసే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించడం జరిగింది. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలో 27 వేల 438 మంది మహిళలకు ఓ.పి. పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అరైవ్ మరియు అలైవ్ లో భాగంగా జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వారి కార్యాలయంలో సి.పి.ఆర్. శిక్షణ, హాట్ స్పాట్ ఏరియాలోని ముఖ్యమైన వ్యక్తులకు 'ఫస్ట్ రేస్పాండేంట్ గోల్డెన్ అవర్" శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లాలో "స్వచ్ఛదనం -- పచ్చదనం" కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియ కొనసాగిస్తూ అవసరమైన నిధులను కేటాయించి గ్రామాలను గాంధీజీ కలలు కన్న గ్రామలుగా తీర్చిదిద్దడం జరుగుతుంది. ప్రభుత్వ పథకాల అమలుపై సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లాలో భూ భారతి చట్టంలో భాగంగా నక్ష లేని 20 గ్రామాలు ఎంపిక జరిగింది. ఇట్టి గ్రామలలో సర్వే పనులు శర వేగంగా జరుగుతుందని తెలిపారు.రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి, సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న పార్లమెంటు సభ్యులకు శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, .. హృదయపూర్వక వందనం తెలిపారు.అనంతరం జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని 735 స్వయం సహాయక సంఘాలకు 73 కోట్ల 50 లక్షల రూపాయలు, మెప్మా ఆధ్వర్యంలోని 46 స్వయం సహాయక సంఘాలకు 6 కోట్ల 9 లక్షల రూపాయల జంబో చెక్ అందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించారు.అలాగేపారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, ఆర్డీవో లు, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

**ఉద్యమ కళాకారుల అమరుల కుటుంబాల ఇచ్చిన మాట ప్రకారం పెన్షను 250 గజాల స్థలం ఇవ్వాలి**

**100 ఏకరాలలో అమరవీరులకు స్మృతి వనం ఏర్పాటు చెయ్యాలి**

**ప్రభుత్వానికి అమరవీరుల ఉద్యమకారుల కుటుంబ సభ్యులు డిమాండ్**



**వేములవాడ, జూన్ 2: నేటి మన దేశమ్ ప్రతినిధి** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో అమరవీరుల స్థూపం వద్ద టీయు జేఏసి రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆదేశాల మేరకు వేములవాడ ప్రధాన కార్యదర్శి లాల దేవ మల్లరాపు పద్మ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు మన తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ కారుల త్యాగాలు మరువలేనివి వారి రక్తం చెమట కన్నీటి ఫలితం ఏందరో అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితమే నెటి తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో పాల్గొన్న ప్రతి అమరవీరుడు ఉద్యమ కారుడు ఉద్యమ కళాకారుడు ప్రతి ఒక్కరూ గౌరవించబడాలి వారి కుటుంబాల సంక్షేమం ఉద్యమకారుల గుర్తింపు వారికి తగిన సదుపాయాలు కల్పించడం తెలంగాణ ప్రభుత్వం బాద్యత తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన రోజు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మా ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం 250 గాజల ఇంటి స్థలం 29000 వేయిాల పెన్షన్ మరియు 100 ఏకారలలొ అమరవీరులకు స్మృతి వనం ఏర్పాటు చెయ్యాలని టీయు జేఏసి రాష్ట్ర కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి మహిళా చైర్మన్ శోభారాణి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రధాన కార్యదర్శి లాల దేవ నాయకత్వం లో మల్లరాపు పద్మ మరియు మిగతా ఉద్యమకారుల అందరం డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు ఇచట మమత లక్ష్మీ రమదేవి నిర్మల ఎల్లవ్వ రమ జ్యోతి లావణ్య రాణి లక్ష్మి దుర్గవ్వ నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు

## సియం సభను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**కొమురం ఆసిఫాబాద్,జూన్ 02(నేటి మనదేశమ్ (ప్రతినిధి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనను, కొత్తగూడ-కొరాఠి గ్రామంలో నిర్వహించిన సామూహిక గృహప్రవేశ కార్యక్రమాన్ని, రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుల ప్రారంభోత్సవాన్ని, భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, వివిధ సంఘాల ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేశారని పేర్కొన్నారు. భారీ సంఖ్యలో సభకు హాజరై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు తెలిపిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, పేదల సంక్షేమం, గృహరహిత కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలు చూపిన ఆదరణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి పార్టీకి మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఆసిఫాబాద్ జిల్లాపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆత్రం సుగుణక్క స్పష్టం చేశారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**రాజన్న సిరిసిల్ల, జూన్ 2: నేటి మన దేశమ్ ప్రతినిధి** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కడు పోలికకు సైనికుడే దొరికిందా



దర్శకుడు గుణశేఖర్ అంటే పరిచయం అక్కర్లేని పేరు. ఇప్పుడేదో ఫ్లాపుల్లో ఉన్నారు కానీ ఒక్కడు, చూడాలని ఉంది, రామాయణం, సొగసు చూడతరమా లాంటి సినిమాలను మూవీ లవర్స్ అంత సులభంగా మర్చిపోలేరు. డెబ్యూ మూవీ లాఠీకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. ఇంత టాలెంట్ ఉన్న ఈ క్రియేటివ్ డైరెక్టర్ ఈ మధ్య తన స్థాయికి తగ్గ కంటెంట్ ఇవ్వలేకపోతున్నారు. యుఫోరియాకి కాసింత హంగామా చేశారు కానీ థియేటర్లలో పనవ్వలేదు. ఓటిటిలో మరీ సూపర్ అనిపించే రెస్పాన్స్ రాలేదు. ఇదిలా ఉండగా తన పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో గుణశేఖర్ ఇచ్చిన ఒక స్టేట్ మెంట్ చర్చకు దారి తీస్తోంది. ఒక్కడు స్టార్ ని దృష్టిలో పెట్టుకుని రాసుకోలేదని, అలా అయితే మహేష్ బాబుకి ఇంకో సైనికుడు అయ్యేదని బాంబు పేల్చారు. ఫలానా హీరోని దృష్టిలో పెట్టుకుని ఒక్కడు రాయకపోవచ్చు కానీ ఒక డిజాస్టర్ తో పోల్చడం ఏమిటని ఫ్యాన్స్ అడుగుతున్నారు. అంటే సైనికుడు మహేష్ ఇమేజ్ వల్లే పోయిందనే ఇన్ డైరెక్ట్ మీనింగ్ ఆయన మాటల్లో వస్తుందిగా. గతంలో ఒక్కడు రీ రిలీజ్ టైంలో లేదా పలు సందర్భాల్లో ఎక్కడా గుణశేఖర్ ఇలాంటి స్టేట్ మెంట్ ఇవ్వలేదు. కానీ హఠాత్తుగా ఇలా చెప్పడం మహేష్ అభిమానులకు చిన్న షాక్ ఇచ్చింది. ఎవరు ఔనన్నా కాదన్నా ఒక్కడు సబ్జెక్టు మహేష్ బాబు మీద పర్ఫెక్ట్ గా ప్లే అయ్యింది. వేరే ఎవరో చేసినా హిట్టయ్యేదేమో కానీ అజయ్ గా సూపర్ స్టార్ పెర్ఫార్మన్స్ దాన్ని ఎన్నో మెట్లు పైకి తీసుకెళ్లింది. అదే మేజిక్ ఇతర భాషల్లో విజయ్, పునీత్ రాజ్ కుమార్, అర్జున్ కపూర్ చేయలేకపోయారు. గుణశేఖర్ ఉద్దేశం ఏదైనా అర్థం మాత్రం ఇంకోలా వెళ్ళిపోయింది. ప్రస్తుతం నాలుగు కథలు సిద్ధం చేసుకున్నానని చెబుతున్న ఈ సీనియర్ దర్శకులు నెక్స్ట్ ఎవరితో చేస్తారనేది ఇంకా డిసైడ్ చేయలేదు. మూడు వందల కోట్ల బడ్జెట్ తనతో వర్కౌట్ కాదనే ఉద్దేశంతోనే హిరణ్యకసిపని డ్రాప్ అయ్యానని చెబుతున్న గుణశేఖర్ భవిష్యత్తులో దాన్ని టేకప్ చేయలేను అంటున్నారు. రుద్రమదేవి ఓ మోస్తరుగా ఆడినా శాకుంతలం దారుణంగా పోవడం దీనికి కారణం కావొచ్చు.

## అస్సలు తగ్గనంటున్న గుణశేఖర్



సీనియర్ దర్శకుడు గుణశేఖర్‌ది ఎప్పుడూ సాహసోపేత ప్రయాణమే. కెరీర్ ఆరంభంలోనే 'బాల రామాయణం'తో పెద్ద రిస్క్ చేశారాయన. దర్శకుడిగా తన హవా తగ్గుతున్న టైంలో 'రుద్రమదేవి' లాంటి భారీ చిత్రాన్ని స్వీయ నిర్మాణంలో నిర్మించడం కెరీర్లోనే అతి పెద్ద సాహసం. ఆ సినిమా అటు ఇటు అయితే ఆయన కెరీర్ ముగిసిపోయేది కానీ.. ఎలాగోలా గట్టెక్కేశారు. కానీ ఆ తర్వాత మాత్రం ఆయనకు కలిసి రావడం లేదు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీయాలనుకున్న 'హిరణ్య కశ్యప' అటకెక్కేసింది. మరో పీరియడ్ మూవీ 'శాకుంతలం' చేదు అనుభవాన్ని మిగిల్చింది. తర్వాత 'యుఫోరియా' అనే యూత్ ఫుల్, సందేశాత్మక చిత్రం తీస్తే దానికీ ఆశించిన స్పందన రాలేదు. సమాజానికి అవసరమైన సినిమానే తీసినప్పటికీ.. కొన్ని లోటు పాట్ల వల్ల, రిలీజ్ టైమింగ్ సరిగా లేకపోవడం వల్ల 'యుఫోరియా' థియేటర్లలో సరిగా ఆడలేదు. ఐతే ఈటీవీ విన్ ద్వారా డిజిటల్‌గా రిలీజయ్యాక 'యుఫోరియా'కు వచ్చిన స్పందన తనలో కొత్త ఉత్సాహం తెచ్చిందని అంటున్నారు గుణశేఖర్. ఈ సినిమాను థియేటర్లలో చూడనందుకు సిగ్గుపడుతున్నామంటూ చాలామంది మెసేజ్‌లు కూడా చేశారని గుణశేఖర్ వెల్లడించారు.

## బడ్జెట్ బయటికి చెప్పడం రిస్కంటారా



మామూలుగా దర్శక నిర్మాతలు తమ సినిమాకు ఎంత ఖర్చు పెట్టినా బడ్జెట్ ని బాహాటంగా బయటికి చెప్పుకోరు. దానికి కారణాలు అనేకం. అలా ఓపెన్ చేయడం వల్ల సోషల్ మీడియా కాలంలో లేనిపోని తలనెప్పులు వస్తాయనే ఉద్దేశంతో ఈ టాపిక్ జోలికి పోరు. కాకపోతే బయట రకరకాల నెంబర్లు తిరుగుతూ ఉంటాయి. వాటిలో కొన్ని నిజాలు లేకపోలేదు. అలాంటి టైంలో ప్రొడ్యూసర్లు వాటిని ఖండించిన దాఖలాలు కూడా తక్కువే. అయితే బుచ్చిబాబు దీనికి భిన్నంగా వెళ్లిపోయారు. నిన్న విజయవాడలో జరిగిన పెద్ది ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మాట్లాడుతూ ఉప్పెన 25 కోట్లలో తీశానని, కానీ పెద్దికి 350 కోట్ల దాకా అయ్యిందని అంత పెద్ద వేదిక మీద చెప్పేయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే ప్యాన్ ఇండియా స్థాయిలో దీనికి ఖర్చు పెట్టారని తెలుసు కానీ విజువల్ ఎఫెక్ట్స్ తక్కువగా ఉండే ఇలాంటి విలేజ్ డ్రామాకు ఇంత మొత్తం ఊహించనిది. అంటే దర్శకుడిగా రెండో సినిమాకే పధ్నాలుగు రెట్ల బడ్జెట్ పెరిగిపోయిందన్న మాట. ఇప్పుడీ మాటతో బుచ్చిబాబు మీద అంచనాలు మరింత ఎక్కువయ్యాయి. రేపు రాత్రి వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత పెరిగింది. ఇంటర్వ్యూలలోనే కాదు స్టేజి మీద కూడా బుచ్చిబాబు చాలా కాన్ఫిడెన్స్ చూపిస్తున్నారు. క్యూబ్ తదితర మాధ్యమాల్లో చూసినవాళ్లు ప్రశంసలు అందించారని బాహాటంగా ప్రకటిస్తున్నారు. ఇది కంటెంట్ మీద నమ్మకంతో చేసేదే అయినా హైప్ ఎక్కువగా ఉన్న ఇలాంటి టైంలో ఇంత పెద్ద స్టేట్ మెంట్లు ఇవ్వడం రిస్కే. టీమ్ చాలా ధీమాగా ఉంది. ఎంతైనా ఊహించుకోండి అంతకంతా పెద్ది మిమ్మల్ని మెప్పిస్తుందనే ఫీలింగ్ అందరిలోనూ కనిపిస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణులు పబ్లిసిటీలో భాగమైపోయి తమ వంతుగా ఎంత చేయాలో అంతా చేశారు. భోపాల్, బెజవాడ ఈవెంట్లను ఇంత ఘనంగా నిర్వహించడం ద్వారా నిర్మాత తన వైపు నుంచి పూర్తి కంట్రిబ్యూషన్ ఇచ్చేశారు. ఇక మిగిలింది కంటెంట్ మాట్లాడ్డమే. రేపు అర్ధరాత్రికి ప్రేక్షకుల తీర్పు తెలిసిపోనుంది.




## 30 దాటాక కూడా రేస్‌లో ఉండాలంటే...



ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్ కు ఒక ఎక్స్ పైరీ డేట్ ఉంటుందనేది ఎప్పటినుంచో వినిపించే మాటే. పాతికేళ్ల నుంచి ముప్పై ఏళ్లు వచ్చే వరకు గ్లామర్ రోల్స్ తో బిజీగా ఉంటారు. ఆ వయసు దాటాక ఆఫర్లు మెల్లగా తగ్గిపోతుంటాయి. అయితే ఈ ఫార్ములాను బ్రేక్ చేసి లాంగ్ రన్ లో నిలబడాలని అనుపమ పరమేశ్వరన్ ఒక సరికొత్త రూట్ లో వెళ్తున్నట్లు కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ప్రేమమ్, శతమానం భవతి లాంటి సినిమాలతో పక్కింటి అమ్మాయి ఇమేజ్ తెచ్చుకుంది. అయితే అమ్మడి క్యూట్ నెస్ తోనే ఇంకో నాలుగైదేళ్లు ఈజీగా నెట్టుకురావచ్చు. కానీ 30 ఏళ్లు దాటాక అదే ఇమేజ్ కంటిన్యూ చేస్తే కొత్త హీరోయిన్ల పోటీలో వెనుకబడిపోయే ప్రమాదం ఉంది. అందుకే కేవలం గ్లామర్ మీద ఆధారపడకుండా, నటనకు స్కోప్ ఉన్న పాత్రల వైపు ఫోకస్ మార్చింది. విద్యాబాలన్, టబు లాంటి సీనియర్లు ముందే ట్రాక్ మార్చుకున్నారు కాబట్టే ఇప్పటికీ లీడ్ రోల్స్ దక్కించుకుంటున్నారు. ఇప్పుడు అనుపమ కూడా అదే దారిలో నడుస్తోంది. గత రెండేళ్లుగా అనుపమ ఎంచుకుంటున్న కథలు చూస్తే ఈ లాంగ్ టర్మ్ ప్లాన్ స్పష్టంగా అర్థమవుతుంది. కార్తికేయ 2 సక్సెస్ తర్వాత కమర్షియల్ ఆఫర్లు చాలానే వచ్చినా వాటన్నింటినీ పక్కన పెట్టింది. పరదా, లాక్ డౌన్, మరీచిక లాంటి లేడీ ఓరియెంటెడ్ కథలనే ఎంచుకుంది. ముఖ్యంగా 'మరీచిక'లో వెంకటలక్ష్మి క్యారెక్టర్ లో చేసిన ప్రయోగానికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇలాంటి క్యారెక్టర్స్ ఎంచుకోవడం వెనుక కొంత రిస్క్ కూడా లేకపోలేదు. కమర్షియల్ సినిమాలు వదిలేస్తే మార్కెట్ తో పాటు రెమ్యునరేషన్ కూడా తగ్గుతుంది. 'కిష్కిందపురి' మినహా మిగతా ప్రయోగాత్మక సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. అయినా సరే తాత్కాలిక హిట్ల కోసం కాకుండా, నటిగా ఒక గుర్తింపు తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఆ ప్రయోగాలు కంటిన్యూ చేస్తోంది. సాయి పల్లవి, కీర్తి సురేష్ లాంటి వాళ్లు కేవలం గ్లామర్ తోనే కాకుండా తమ టాలెంట్ తోనే ఇండస్ట్రీలో నిలబడ్డారు. ఇప్పుడు అనుపమ కూడా ఆ రూట్ నే ఫాలో అవుతోంది. 30 ఏళ్ల వయసులోనే ఇమేజ్ మార్చుకుని భవిష్యత్తు కోసం గట్టి పునాది వేసుకుంటోంది. కమర్షియల్ గా కొన్ని సినిమాలు వర్కౌట్ కాకపోయినా, క్రిటిక్స్ మెప్పు పొందితే భవిష్యత్తులో బలమైన పాత్రలు దక్కుతాయని నమ్ముతోంది.



# బిజినెస్ న్యూస్



## 4 రోజుల నష్టాలకు బ్రేక్.. లాభాల్లో ముగిసిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ట్రేడైన సూచీలు.. ఆఖరిలో కొనుగోళ్ల మద్దతు లభించి లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీల నాలుగు రోజుల వరుస నష్టాలకు తెరపడింది. సెన్సెక్స్ ఉదయం 73,945.20 పాయింట్ల (క్రితం ముగింపు 74,267.34) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,815.12 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత పుంజుకొంది. ఇంట్రాడేలో 74,862.19 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 382.50 పాయింట్ల లాభంతో 74,649.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 100.95 పాయింట్ల లాభంతో 23,483.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.28గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 93.96 డాలర్ల వద్ద కొనసాగు తుండగా.. బంగారం 4528 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## 2026 అవెంజర్ వచ్చేసింది : ధర ఎంతో తెలుసా?



ప్రముఖ వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో.. దేశీయ విఫణిలో సరికొత్త అవెంజర్ స్ట్రీట్ 220ను లాంచ్ చేసింది. దీని ప్రారంభ ధర రూ.1.30 లక్షలు (ఎక్స్ షోరూమ్). కంపెనీ తన స్ట్రీట్ 160 ఉత్పత్తిని నిలిపివేసిన తర్వాత.. ఈ 2026 మోడల్ విడుదల చేసింది. 2026 బజాజ్ అవెంజర్ స్ట్రీట్ 220 బైక్ ఎబోనీ బ్లాక్, కాక్‌టెయిల్ రెడ్ వైన్ అనే రెండు పెయింట్ స్కీమ్‌లలో లభిస్తుంది. ఎత్తైన హ్యాండిల్‌బార్, ముందుకు అమర్చిన ఫుట్‌పెగ్‌లతో, ఈ మోటార్‌సైకిల్ తన రిలాక్స్డ్ డిజైన్‌ను కొనసాగిస్తూ.. సౌకర్యవంతమైన రైడింగ్ పొజిషన్‌ను అందిస్తుంది. ఇది రౌండ్ హెడ్‌ల్యాంప్‌ను.. దానిపై ఫ్యూయల్ గేజ్‌తో కూడిన ఫ్యూయల్ ట్యాంక్ ప్రత్యేకమైన డిజైన్‌ను కూడా కలిగి ఉంది. అవెంజర్ 220 స్ట్రీట్‌లో 220 సీసీ ఎయిర్-ఆయిల్ కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్ ఉంది. ఇది 8,500 ఆర్పీఎం వద్ద 19 హార్స్ పవర్, 7,000 ఆర్పీఎం వద్ద 17 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. ఈ బైక్ 5 స్పీడ్ గేర్‌బాక్స్ ద్వారా వెనుక చక్రానికి పవర్ డెలివరీ చేస్తుంది. ఈ మోటార్‌సైకిల్‌కు ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుకవైపు ప్రీలోడ్ సర్దుబాటుతో కూడిన రెండు షాక్ అబ్జార్బర్‌లు ఉన్నాయి. బ్రేకింగ్ విధులను ముందువైపు 280 మిమీ డిస్క్ బ్రేక్, వెనుకవైపు 130 మిమీ డ్రమ్ బ్రేక్ నిర్వహిస్తాయి. భద్రతను పెంచడానికి, ఈ మోటార్‌సైకిల్‌లో సింగిల్-ఛానల్ ఏబీఎస్ అమర్చారు.

## ప్రైమ్ యూజర్లకు షాక్.. అమెజాన్ మ్యూజిక్‌లో ఇక యాడ్స్




ప్రైమ్ యూజర్లకు అమెజాన్ షాకిచ్చింది. ఇన్నాళ్లు వీరికి ఉచితంగా లభిస్తున్న అమెజాన్ మ్యూజిక్‌లో ఇకపై అడ్వర్టైజ్‌మెంట్లు రానున్నాయి. ఒకవేళ యాడ్‌ఫ్రీ మ్యూజిక్, ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్, ప్రీమియం క్వాలిటీ ఆడియో ఎక్స్‌పీరియన్స్ కావాలనుకునేవారు పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం 'అమెజాన్ మ్యూజిక్ అన్‌లిమిటెడ్' పేరిట కొత్త ప్లాన్‌ను తీసుకొచ్చింది. అమెజాన్ మ్యూజిక్ సేవలను మూడు కేటగిరీలుగా విభజించింది. అమెజాన్ మ్యూజిక్ అన్‌లిమిటెడ్ అనేది ఇందులో పెయిడ్ ప్లాన్. దీంట్లో ప్రీమియం మ్యూజిక్, హై ఆడియో క్వాలిటీ ఫీచర్లు ఉన్నాయి. 100 మిలియన్ పాటలు, పాడ్‌కాస్ట్‌లు, హెచ్‌డీ, అల్ట్రా హెచ్‌డీ, స్పేషియల్ ఆడియో, డాల్బీ అట్మాస్ వంటి ఫీచర్లు లభిస్తాయి. ఇందుకోసం ప్రైమ్ యూజర్లు నెలకు రూ.99, నాన్-ప్రైమ్ యూజర్లు రూ.119 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి ఈ ప్లాన్‌ను ప్రైమ్ మెంబర్లకు ఆరు నెలల పాటు ఉచితంగా అందిస్తోంది. ఇక అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌తో పాటు వచ్చే అమెజాన్ మ్యూజిక్‌కు ఎలాంటి డబ్బులూ చెల్లించనక్కర్లేదు. ఇందులో 100 మిలియన్ పాటలు, పాడ్‌కాస్ట్‌లు లభిస్తాయి. అయితే, అడ్వర్టైజ్‌మెంట్లు దర్శనమిస్తాయి. ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్ సపోర్ట్‌ను నిలిపివేశారు. 'అమెజాన్ మ్యూజిక్ ఫ్రీ' పేరుతో ఉచిత ప్లాన్ త్వరలో భారత్‌లో అందుబాటులోకి రానుంది. అయితే, ఇందులో పెయిడ్ ప్లాన్‌తో పోలిస్తే పరిమిత ఫీచర్లు మాత్రమే ఉంటాయి. పైగా మధ్యమధ్యలో యాడ్స్ వస్తాయి. ఇప్పటికే పలు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఫ్రీ, యాడ్ సపోర్ట్, ప్రీమియం ప్లాన్‌లను తీసుకొచ్చాయి. అమెజాన్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది.

## లేఆఫ్‌ల వేళ.. హెచ్1బీ టెకీలకు ఎన్విడియా కళ్లు చెదిరే ప్యాకేజీ




లేఆఫ్‌ల కారణంగా ఉపాధి కోల్పోయి అమెరికాలో నివసిస్తోన్న భారతీయ హెచ్-1బీ వీసాదారులు 60 రోజుల్లో మరో ఉద్యోగాన్ని వెతుక్కోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆ దేశం నుంచి వెళ్లిపోవాల్సిన పరిస్థితి. టెక్ దిగ్గజ సంస్థలన్నీ ఉద్యోగాలకు కోత పెడుతూ, పెద్దగా నియామకాలు చేపట్టకపోవడంతో ఈ వీసాదారులు గందరగోళ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ఎన్విడియా (చీజఅఎఖు) విదేశీ టాలెంట్‌పై దృష్టిసారించింది. అందులోభాగంగా హెచ్-1బీ వీసాదారుల నియామకాల సంఖ్యను పెంచుతోంది. 2026లో మొదటి రెండు త్రైమాసికాలకు 1200 మంది హెచ్-1బీ కేటగిరీ కింద ఉద్యోగులను తీసుకునేందుకు కావాల్సిన అనుమతులు పొందింది. గతేడాది ఇదే సమయంలో ఆ సంఖ్య వెయ్యిగా ఉంది. ఫెడరల్ ఫైలింగ్స్ కంపెనీ ఈ వివరాలను పేర్కొంది. అమెరికాకు హెచ్-1బీ (ఎ-1దీ) టాలెంట్‌ను ఎక్కువగా అందిస్తోన్న దేశం భారత్. ఆ వీసాను పొందుతున్న విదేశీయుల్లో భారతీయుల వాటా 70 శాతానికి పైనే ఉంది. అంటే ఆ వీసా కింద నియామకాలు పెరిగితే.. లబ్ధిదారుల్లో ఎక్కువమంది భారతీయులే ఉండే అవకాశం ఉంది. ఎన్విడియా (చీజఅఎఖు) నియామకాల సంఖ్యను పెంచడమే కాకుండా.. ఇంజినీరింగ్, ఏఐ నిపుణులను తమ సంస్థలో చేర్చుకునేందుకు భారీగా వేతనాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఒక ఇంజినీరుకు 3,91,000 డాలర్లు (సుమారు రూ.3.72 కోట్లు), రీసెర్చ్ సైంటిస్ట్‌లకు 3,56,500 డాలర్లు (రూ.3.39 కోట్లు), ప్రొడక్ట్ మేనేజర్‌కు రూ.3.61 కోట్లు, హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ మేనేజర్లకు రూ.3.50 కోట్లు, ఇక డైరెక్టర్ స్థాయి పదవులకు అయితే రూ.4.64 కోట్ల వార్షిక వేతనాలను ఇవ్వనుంది. స్టాక్ గ్రాంట్స్, బోనస్ కాకుండానే ఈ వేతనాలు చెల్లించనున్నట్లు ఫైలింగ్స్‌లో వెల్లడించింది. టెక్ రోల్స్‌లో ఏఐ అల్గారిథమ్ ఇంజినీర్లు, ప్రిన్సిపల్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. వారికి రూ.4 కోట్లకు పైగా వేతనాలు లభించనున్నాయి. ఏఐ రేసులో ముందువరుసలో ఉండేందుకు ఎన్విడియా చేస్తోన్న ప్రయత్నాల్లో భాగంగా.. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, చిప్ డిజైన్, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కస్టమర్ ఫేసింగ్ టెక్నికల్ రోల్స్‌లో ఈ నియామకాలు ఉండనున్నాయి. ఇదిలాఉంటే.. ఈ ఏఐ యుగంలో డేటా సెంటర్లకు అత్యాధునిక చిప్‌లను అందిస్తూ ప్రపంచంలోనే అగ్రగామి కంపెనీగా ఉన్న ఎన్విడియా.. ఇకపై వ్యక్తిగత కంప్యూటర్లకూ ఏఐ ఆధారిత సూపర్ చిప్‌ను అందించనుంది. మౌస్, కీబోర్డ్ అవసరం లేకుండా ఏఐ ఏజెంట్లే కంప్యూటర్‌ను ఆపరేట్ చేస్తాయి. దాదాపు 40 ఏళ్ల తర్వాత పర్సనల్ కంప్యూటర్ (పీసీ) చరిత్రలో జరుగుతున్న అతిపెద్ద మార్పు ఇది. 'ఆర్‌టీఎక్స్ స్పార్క్' పేరుతో ఈ ఏడాది చివరికి మార్కెట్లోకి రానున్న ఈ చిప్‌ను సోమవారం తైవాన్ రాజధాని తైపీలో ఎన్‌విడియా సీఈవో జెన్సెన్ హువాంగ్ ఆవిష్కరించారు.

# సమస్యలు దృష్టికి తీసుకువెళ్తానని అవకాశం ఇవ్వలేరు..

**.ముఖ్యమంత్రి పై కోవ లక్ష్మి ఫైర్**

**ఆదివాసి ఎమ్మెల్యే ను అవమానించడం దారుణం**



**కొమురం ఆసిఫాబాద్,జూన్ 02(నేటి మనదేశమ్ ప్రతినిధి) :** సభకు అధ్యక్షత వహించాల్సిన నన్నే మాట్లాడనివ్వకుండా అవమానించారు. ఒక ఆదివాసీ మహిళా ఎమ్మెల్యేపై ముఖ్యమంత్రి చూపిన ఈ వైఖరి అత్యంత బాధాకరం అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తమ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సభ సాక్షిగా సమస్యలు లేవనెత్తితే ఏం జవాబు చెప్పాలో అర్థం కాకనే సీఎం నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తే అడ్డుకున్నారని, ఇది తనను మాత్రమే కాకుండా మొత్తం ఆదివాసీ సమాజాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. నేను ఆరు గ్యారెంటీల గురించి అడగడానికి వెళ్లలేదు. మా ప్రజల కష్టాలు చెప్పడానికి వెళ్లాను. గుండి బ్రిడ్జి, లక్మాపూర్ బ్రిడ్జి, వట్టివాగు ప్రాజెక్టు, కేబీ ప్రాజెక్టు, మెడికల్ కాలేజీ, తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి గురించి మాట్లాడాలని అనుకున్నాను. కానీ మాట్లాడనివ్వలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజీలో 116 పోస్టులు ఉంటే కేవలం 12 పోస్టులే భర్తీ చేశారు. 300 పడకల ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీరు లేదు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అటవీ శాఖ అనుమతుల పేరుతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఇవన్నీ చెప్పాలనుకుంటే అవకాశం ఇవ్వలేదు అని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులపై కూడా ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వస్తే స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజల సమస్యలు ఎందుకు చెప్పడం లేదనీ ప్రజల ఇబ్బందులు చెప్పాల్సిన వారు చప్పట్లు కొట్టడానికే పరిమితమయ్యార అని వ్యాఖ్యానించారు.,ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రశ్నలు లేవనెత్తిన ఆమె వేల ఇళ్లు మంజూరు చేశామని చెబుతున్నారు. కానీ ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయని పూర్తి చేసిన వారికి ఇప్పటికీ డబ్బులు అందలేదన్నారు ప్రజాపాలన అంటున్నారు, ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. అసలు ఆ రాజ్యం ఎక్కడ ఉంది అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీలపై కూడా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఎక్కడ, గ్యాస్ సబ్సిడీ ఎక్కడ, తులం బంగారం ఎక్కడ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కనీసం రూ. 100 కోట్ల నిధులు ప్రకటిస్తారని ఆశించాం. కానీ సభ పెట్టి ప్రచారం చేసుకోవడం తప్ప జిల్లాకు ఒరిగిందేమీ లేదు. ప్రజాధనంతో భారీ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదు అని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ, జోడేఘాట్ అభివృద్ధికి రూ. 25 కోట్లు ఖర్చు చేశారు. గుస్సాడి కళాకారుడు కనకరాజుకు ఇల్లు, కోటి రూపాయల నగదు ఇచ్చారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి అని సవాల్ విసిరారు. సీఎం నన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా చూశారా, ఆదివాసీ మహిళగా చూశారా తెలియదు. కానీ సభకు అధ్యక్షత వహించాల్సిన నన్నే మాట్లాడనివ్వకపోవడం అత్యంత అవమానకరం. ప్రజా సమస్యలు చెప్పే అవకాశం కూడా లేకపోతే అలాంటి పదవులు ఎందుకు అందుకే బాధతో సభ మధ్యలో నుంచి వెళ్లిపోయాను అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చివరగా, ప్రజల కోసం పోరాడటం ఆపను. జిల్లా సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా వెళ్తాను. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్,వైస్ చైర్మన్ అహ్మద్, సింగల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, సర్పంచ్ పోచయ్య, కౌన్సిలర్లు బాలకృష్ణ, నాగుబాయ్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, టౌన్ అధ్యక్షుడు హైమద్, నాయకులు ని సార్ ,అశోక్ ,సాయి, కాసిం ,రవి, రాజ్ కుమార్ , అన్సార్ , నారాయణ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన విద్యాశాఖ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన డి. వసంతి..

**జిల్లా కలెక్టర్ అంకిత్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న డీఈవో...**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేటి మనదేశమ్),** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి గా శ్రీమతి డి. వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతి ని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ డీ శంభు ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేశారు.జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని శ్రీమతి డి. వాసంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**-ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఇష్టానుసారం!**



**శంకరపట్నం జూన్ 2 నేటి మన దేశమ్** ఇందిరమ్మ ఇల్లు కు దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఇందిరమ్మ ఇల్లు రాకుండా అడ్డుపడడంతో తీవ్ర మనస్థాపం చెంది,మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన జిల్లాలో ని శంకరపట్నం మండలం ఆముదాలపల్లిలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన దొంగల సతీష్(30) గొర్రెలు పెంచుతూ జీవనోపాధి పొందుతున్నారు.గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న గూడూరు సతీష్ రెడ్డి,పైలెట్ గోపికృష్ణ ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.సతీష్ కు భార్య,కుమార్తె,కుమారుడు ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారులు హనుమంతరావు**





**కామారెడ్డి,జూన్ 02.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రభుత్వ సలహాదారులు (బీసీ సంక్షేమ శాఖ) హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అమర వీరులకు నివాళులర్పించారు.అనంతరం ఐడీఓసీ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారులు పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వ సలహాదారులు హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మెమెంటోలు అందజేసి అభినందించారు.అంతర్జాతీయ యోగా పోటీలలో ప్రతిభ కనబరిచిన యోగా విద్యార్థులకు రూ. 50 వేల నగదు ప్రోత్సాహకం, జ్ఞాపికలను అందజేశారు. అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఏడుగురు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్ సందర్శించి శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎన్.వి గిరి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి, మే 02 (నేటి మనదేశమ్):** : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటం ఎంతో గొప్పవని కొనియాడారు.అమరవీరుల పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్న ఆయన, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.అమరవీరుల స్థూపం వారి త్యాగాలను భావితరాలకు గుర్తు చేస్తూ స్ఫూర్తినిచ్చే స్మారక చిహ్నంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు.**

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు, జూన్ :2(నేటిమనదేశమ్ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్లు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఇంచార్జీ ఆర్డీవో ప్రతాప్, డి ఆర్ డి ఎ పి డి చంద్రశేఖర్, ఏపీడి గోట్టే శ్రీనివాస్, డిపిఎం, గడ్డం శ్రీనివాస్, మెప్మా ఏ డి ఎం సి వాహిదా, ఏపీఎం శ్రీనివాస్, మహిళా సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు దేశానికే ఆదర్శం-షబ్బీర్ అలీ




**ఆదిలాబాద్ జూన్ 02 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారుల గృహవేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ప్రభుత్వ విప్ మహమ్మద్ అలీ షబ్బీర్,కలెక్టర్ రాజర్షిషా,ఇందిరమ్మ ఇళ్ళు పథకం దేశానికే ఆదర్శం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం పట్టణంలోని 42వ వార్డు రిక్షా కాలనీలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు బైష్ ఠాకూర్ మంగళ,గణపత్ వార్ దేవమ్మ-వసంత్ రావుల గృహ ప్రవేశానికి ప్రభుత్వ విప్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం సలహాదారులు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని నీరుపేదల కళను నిజం చేస్తుందని,అందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా విడతల వారీగా లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలను అందజేస్తుందని వివరించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు వివరాలను తెలుసుకొని వారికీ నూతన గృహ ప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్,గృహనిర్మాణ శాఖ పిడి శంకర్,వార్డ్ కౌన్సిలర్ స్వాతి,ఇతర అధికారులు,లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో సభలు నిర్వహించారు...

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**




**కొమురం ఆసిఫాబాద్,జూన్ 02(నేటి మనదేశమ్ ప్రతినిధి)** : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీ వార్డులలో సభలు నిర్వహించి సంబంధిత మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డిజిపి సివి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్.పి.లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీ వార్డులలో సభలు నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు హాజరు రావాలని తెలిపారు. ఆయాసభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించాలని, పర్యావరణం, అటవీ శాఖలపై చర్చించాలని, యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పనిచేసి వేగవంతం చేయాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. సభలలో మహిళ రక్షణ, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తరలింపు చేపట్టాలని, భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల జలమయంపై ఇండ్లలోనికి నీరు చేరినట్లయితే నిరాశ్రయులకు వెంటనే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించాలని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో 4 రోజులపాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వర్షాలు కురిసే సమయంలో నీరు నిలవ ఉండే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని, అదసగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 4 రోజులపాటు నిర్వహించే గ్రామ సభలు, వార్డు సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని సభలలో వివరించాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మతాల పేరుతో రాజకీయాలు చేస్తే ఫలితాలు శూన్యం..

**మైనార్టీల సంక్షేమానికి సర్కార్ కృషి..**
**జగిత్యాల జిల్లా కేంద్రంలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటు..**
**రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్..**
**జగిత్యాలతో మంత్రి అడ్లూరితో కలిసి మీడియా సమావేశం..**



**జగిత్యాల, జూన్ 02(నేటి మన దేశమ్ ప్రతినిధి):**మతాల పేరుతో రాజకీయాలు చేస్తే అభివృద్ధి శూన్యమని తాను మత రాజకీయాలకు దూరంగా ఉంటానని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ అన్నారు. జగిత్యాలలో మంత్రి అజారుద్దీన్‌తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ 1969 నుండి మొదలుకొని అనేక ఉద్యమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వరాష్ట్రాన్ని 2014లో సాధించుకున్నారని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రికెటర్ గా తన కెరియర్ ప్రారంభించి ప్రస్తుతం రాజకీయాల్లో కొనసాగుతున్నానని మంత్రి తెలిపారు. మతాల పేరుతో కొందరు రాజకీయాలు చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ అన్నారు. గత రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని టీం వర్క్ చేస్తేనే ఫలితాలు వస్తాయని అజారుద్దీన్ తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రైసింగ్ తెలంగాణ పేరుతో ముందుకు సాగుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణకు గుర్తింపు తీసుకు వస్తున్నారని మంత్రి అన్నారు. విద్యా ద్వారానే సమాజంలో మార్పులు వస్తాయని ఎందుకు అనుగుణంగా విద్య వ్యవస్థలో ముఖ్యమంత్రి గారు సమూల మార్పులు తీసుకువచ్చారని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో మైనార్టీ సమస్యలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మైనార్టీల సమస్యల పై ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అజారుద్దీన్ స్థానిక నాయకులను కోరారు.జిల్లా కేంద్రంలో ఈద్గా, కాబరస్థాన్ ఏర్పాటు పై కలెక్టర్ తో మాట్లాడి సమస్య ను పరిష్కరిస్తానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.. విద్యార్థుల స్కాలర్ షిప్ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. జగిత్యాల లో మెడికల్ కాలేజ్ ను చూస్తే సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉర్దూ పాఠశాల సమస్యని పరిష్కరిస్తాని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు. నేను బ్యాటింగ్ ఎంత స్పీడ్ గా చేస్తానో నేను మంత్రిగా అలానే పని చేస్తానని అన్నారు.జగిత్యాలలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోనే క్రీడాకారులకు సైతం జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగే విధంగా తనవంతుగా కృషి చేస్తానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు.జగిత్యాల జిల్లాలోని మైనార్టీ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి మంత్రి అజారుద్దీన్ కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. క్రీడకారునిగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావడం చాలా సంతోషమని మంత్రి అడ్లూరి అన్నారు. క్రీడాకారులకు కులం, మతం ఉండదని మంత్రి తెలిపారు. అజారుద్దీన్ మంత్రిగా రాణించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రాజెక్ట్ ల నిర్మాణం జరిగిందని జగిత్యాల జిల్లా వ్యవసాయానికి మారుపేరుగా మారడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర మరువలేనిది: జిల్లా అదనపు న్యాయమూర్తి జయప్రసాద్



**సిద్దిపేట జూన్ 02 నేటి మనదేశమ్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయప్రసాద్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో న్యాయవాదులు క్రియాశీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని న్యాయవాదులు ఛలో డిల్లీ కార్యక్రమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు.న్యాయమూర్తులు కూడా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమకారులపై పెట్టిన కేసుల పట్ల సానుకూల తీర్పులను ఇచ్చారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిధులు ,నియామకాలు అనే నినాదంతో రాష్ట్ర ఉద్యమం ఉధృతంగా సాగిందని కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. రాష్ట్రం కోసం అమరులైన అమరులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడింది కాబట్టి సిద్దిపేట జిల్లా కోర్టు ఏర్పాటు సహకారమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు ప్రభుత్వ పారదర్శకత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వేముగంటి తరణి, కే . సౌజన్య, కుమార స్వామి, ఏవో ఆసీఫ్ ఇక్బాల్,కోర్టు సిబ్బంది శ్రీహరి, నరహరి , కరుణశ్రీ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.రమేష్ బాబు, కార్యదర్శి సదానందం, న్యాయవాదులు ప్రతి ప్రకాశ్, యస్.జనార్ధన్ రెడ్డి, నగేష్,పల్లెటూరు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు రాష్ట్ర పురోగతికి పాటుపడాలి




**ములుగు,జూన్:2(నేటిమనదేశమ్ ప్రతినిధి )**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ జాతీయ జెండాను ఆవిష్కరించి, ఈ వేడుకల్లో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం,ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటాన్ని, అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి పౌరుడు రాష్ట్ర పురోగతికి పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, మెప్మా ఎడిఎంసి, వహీదా, మున్సిపల్ కౌన్సిలర్లు,గుంటోజు పావని, యాసం వసంత, గోనెల భరత్ కుమార్,గజ్జెల సుస్మిత, సునీత, సిలువేరు సాంబయ్య, పొడాల ఓం ప్రకాష్,కొయిల లక్ష్మి, కొత్త సురేందర్, గుగ్గిళ్ళ దివ్య, కేశెట్టి. నవీన్, కుత్బుద్దీన్, సర్పుద్దీన్, కాంగ్రెస్ నాయకులు చింత నిప్పుల బిక్షపతి, ఓడ రాజు, అధికారులు, ఆర్పిల యూనియన్ అధ్యక్షురాలు కాంతల మాధవి, రమణి, శ్వేత, శ్రీను మొగిలి, సునీత, అనుష సౌజన్య, లక్ష్మి, జంపాలు, రవి మున్సిపాలిటీ సిబ్బంది యూనియన్ నాయకులు నద్దునూరి సుదర్శన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత-గంగాధర్**
**మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**కోరుట్ల, జూన్ 02 నేటి మన దేశమ్ (ప్రతినిధి)::** తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత–గంగాధర్‌పిలుపునిచ్చారు.మంగళవారంతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకునికోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, వైస్ చైర్మన్ షాషేద్ ఉల్ అహద్, మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.పట్టణ ప్రజలకు ఆమె తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తిరుమల వసంత– గంగాధర్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ కృషి చేస్తున్నది అందులో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రెంజర్ల కళ్యాణి, సోగ్రబి దాసరి సునీత, జాల మాధవి, సొరుపాక రమాదేవి, మున్సిపల్ అధికారులు, పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలి..

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్, జూన్ 02 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం సాయంత్రం దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్, రేవోజిపేట్ గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ.., మండలంలోని మొత్తం కొనుగోలు కేంద్రాలు, వచ్చిన పంట దిగుబడి, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, గోదాములకు మిల్లులకు తరలించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం, అందుబాటులో ఉన్న హమాలీలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఏమాత్రం ఆందోళన పడవలసిన అవసరం లేదని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్ యాదవ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జోహార్ తెలంగాణ అమరవీరులకు : డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



**జూబ్లీహిల్స్ జూన్ 02 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా వెంగళరావునగర్ కాలనీ లో వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో అసోసియేషన్ చైర్మన్ ,చీఫ్ అడ్వైజర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జండా ఆవిష్కరించి తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మంది పైగా అమరులయ్యారన్నారు. తెలంగాణ పునర నిర్మాణం లో మనమందరము పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన వారి ఆశయ సాధనకు కృషి చేయాలని వెల్లడించారు.తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతూ ప్రతి కుటుంబములో సంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకొంటూ అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసారు. కార్యక్రమములో వెంగళరావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రిటైర్డ్ సూపరిండెంట్ ఆఫ్ జైల్స్ ఎం. రంగారావు,ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ టి.వి.రెడ్డి , కోశాధికారి హై కోర్ట్ న్యాయవాది ఎం.లక్ష్మి కాంత రావు, మహిళా నాయకురాలు బి.రాణి,కార్యవర్గ సభ్యులు ఎం.ప్రదీప్ కుమార్ , కుటుంబరావు, వెంకటేశ్వర్లు, లీలానంద రెడ్డి

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

**- ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ వేముల వీరేశం**

**నిర్మల్, జూన్ 02 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వ విప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ రాష్ట్రావతరణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్పీ మహేష్ బి గీతే**



**వేములవాడ, జూన్ 02: నేటి మన దేశమ్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రజల భద్రత, శాంతి పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,ఏ.ఓ పద్మ,సి.ఐ శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్,రవీందర్,మొగిలి,రవి, ఆర్.ఐ లు మధుకర్, సురేష్, ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- లబ్ధిదారులకు పథకాలు పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల, జూన్ –02: నేటి మన దేశమ్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సందేశాన్ని వినిపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అటవీ శాఖ, డీఆర్డీఓ, పోలీస్ శాఖ, పౌర సంబంధాల శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ ఉత్సవాల కింద అటవీ శాఖ ఆద్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు మొక్కలు నాటారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పి నాగేంద్రాచారి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**



**వేములవాడ, జూన్ 02: నేటి మన దేశమ్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించి, పార్టీ నాయకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దీర్ఘకాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం 29వ రాష్ట్రంగా అవతరించి ప్రజల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరోగమనంలోకి వెళ్లిందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు మరోసారి ప్రజలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు: జాతీయ జెండాను ఆవిష్కరించిన సీపీ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్



**సిద్ద్‌పేట జూన్ 02 నేటి మనదేశమ్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి సిపి రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాలు, సుదీర్ఘ పోరాటం తర్వాతే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. తెలంగాణ సాధన కోసం జరిగిన శాంతియుత ఉద్యమంలో శాంతిభద్రతలను కాపాడుతూ కీలక పాత్ర పోషించిన పోలీసు వ్యవస్థ సేవలు ఎప్పటికీ మరువలేనని, పోలీస్ శాఖ అనేది అత్యంత క్రమశిక్షణతో కూడిన బలగమని , ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది ఆ క్రమశిక్షణను నిరంతరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మనం ధరించే యూనిఫాం, సమాజం మనపై ఉంచిన బాధ్యతకు మరియు నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఖాకీ యూనిఫాం యొక్క గౌరవాన్ని, ప్రతిష్టను కాపాడేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధి నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబాబు, ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం





**సిద్ద్‌పేట జూన్ 02 నేటి మనదేశమ్ ప్రతినిధి** :సిద్దిపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ జిల్లా అభివృద్ధిలో అధికారులందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా నిలిచేలా సిద్దిపేట జిల్లాలో అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే గ్రామీణ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో దేశ స్థాయిలో ఏ అవార్డు ప్రకటించిన సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలుస్తుందని మును ముందు కూడా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గరిష్ట స్థాయిలో విజయవంతం అయ్యేలా అధికారులు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ రాజ్ కుమార్, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మూడు కార్యక్రమాలు తీసుకుంది..తెలంగాణ లో ఉన్న ప్రతి పౌరుడికి ఇందిరమ్మ జీవిత భీమా పథకం తీసుకొచ్చింది..ప్రతి కుటుంబానికి అండగా ఉండేలా కార్యక్రమాన్ని అమలు చేశాం..2 లక్షల పెన్షన్లు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారులకు ,కవులు, కళాకారులు, గుర్తింపు గౌరవాన్ని ఇచ్చేలా గుర్తింపు కమిటీ ఏర్పాటు చేసి వారిని గుర్తించడానికి భవిష్యత్ లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గౌరవించుకోవడం..అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. సకల జనులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ కేసులు ,దాడులు ,నష్టపోయిన వారిని గౌరవించి గుర్తించే కార్యక్రమం తీసుకుంటున్నాం. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో మొదటి దశలో ఒక్కో నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడం జరిగింది. రెండవ దశలో నిన్న ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు ఆసిఫాబాద్ లో ప్రారంభించారు..ధాన్యం కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం..వ్యవసాయ అధికారులు ,రైతులతో సమావేశం త్వరలోనే ఏర్పాటు చేస్తాం. జిల్లాలో సంవత్సరానికి లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరం కానీ ఇక్కడ 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుంది. రైతులు మనకు అవసరమైన సన్న బియ్యం పండించేలా విత్తనాల నుండే అవగాహన కల్పిస్తాం..ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.. మన దగ్గర నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభమైంది..ప్రతి ఉద్యోగి జర్నలిస్ట్ లు ప్రతి ఒక్కరు ఏకకాలంలో మొక్కలు నాటేలా గ్రామగ్రామ నా ప్రణాళికలు రూపొందిస్తున్నాం..మా నియోజకవర్గంలో ప్లాంటేషన్ పై ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకున్నాం.. రాష్ట్ర వ్యాప్తంగా అలాంటి కమిటీ వేసేలా ప్లాన్ చేస్తున్నాం..3 లక్షల ఈత చెట్లు సిద్ధంగా ఉన్నాయి.. కాలువల గట్లు ,ప్రభుత్వ స్థలాల్లో నాటడానికి ప్లాన్ చేస్తున్నాం..ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య పెంచేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ తీసుకుంటున్నాం. జూన్ 12 న స్కూల్ లు ప్రారంభం అవుతున్నాయి..అదే రోజు వారికి అవసరమైన కిట్లు అందిస్తాం..ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్స్ నిర్మాణం అవుతున్నాయి..బడిబాట కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమం చేపడుతున్నాం. ఎక్కడైతే రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలు ఉంటాయో..అక్కడ పాడైపోయిన వాహనాలు ఏర్పాటు చేస్తాం ..అవసరమైతే గతంలో ప్రమాదాల్లో మరణించిన వారి ఫోటోలు కూడా పెడతాంతెలంగాణ ఆకాంక్షల కోసం రాష్ట్రం ఏర్పడింది.. వారికి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుంది..తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం తరుపున ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతుంది..నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు అనేక ఇళ్లు ఇచ్చాం..పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం..ఆర్టీసీ ఆపరేషనల్ లాస్ నుండి లాభాల్లోకి తీసుకొచ్చాం..రోజుకు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు.. 35 లక్షల కిలోమీటర్లు బస్సులు ప్రయాణం చేస్తున్నాయి..

## ఉద్యోగాల భర్తీ చేస్తున్నాం.. త్వరలోనే మరిన్ని నోటిఫికేషన్లు వస్తున్నాయి..

### బాసర ఐఐఐటీ కి సోమారం మోడల్ స్కూల్ విద్యార్థులు




**హుజురాబాద్,జూన్ 2,నేటి మన దేశమ్:** సైదాపూర్ మండలం సోమారం మోడల్ స్కూల్ లో చదివిన ఆవుల లిఖిత్,కే.శృతి ఇటీవల వెలువడించిన టెన్త్ లో అత్యుత్తమ మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐఐఐటీలో సీట్లు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి.సంపత్ కుమార్ తెలిపారు. చదువు పట్ల విద్యార్థులు చూపిన శ్రద్ధ,బాసర ట్రిపుల్ ఐఐఐటీలో సీటు సాధించడం పట్ల గ్రామస్థులు,ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైనవని ఈ విద్యార్థినులు నిరూపించారాన్నారు.

## 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం: మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ



**మందమర్రి, మే 02 (నేటి మనదేశమ్):** మందమర్రి ఏరియా పరిధిలో 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ. ముఖ్య అతిథిగా హాజరై, ఏరియా స్థాయి అధికారిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా వ్యాప్తంగా నిర్వహించిన. ఉదయం 07:00 గంటలకు: రామకృష్ణాపూర్‌లోని అమరవీరుల స్తూపానికి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్. చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఉదయం 07:30 గంటలకు: ఆర్కేపీలోని ఠాగూర్ స్టేడియంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉదయం 08:00 గంటలకు: మందమర్రి ఎస్.సి. హైస్కూల్.మైదానంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్. చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. ఉదయం 08:30 గంటలకు: ఎస్.సి. హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఏరియా జీఎం. రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఉదయం 09:30 గంటలకు: జీఎం కార్యాలయంలో. తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు నివాళులర్పించి, పతాకావిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీ.ఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పోరాటాల ఫలితంగా సిద్ధించిన గడ్డ మన తెలంగాణ అని కొనియాడారు. సాంస్కృతిక వైభవానికి, వీరత్వానికి ప్రతీక అయిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతోందని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో, చీకట్లను చీల్చి వెలుగులు నింపడంలో 'తెలంగాణ కామధేనువు' సింగరేణి సంస్థ మరియు ఉద్యోగుల శ్రమ వెలకట్టలేనిదని, అదే సంకల్పంతో రాష్ట్రాభివృద్ధిలో మనమంతా భాగస్వామ్యులం కావాలని పిలుపునిచ్చారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు:ఈ రోజు సాయంత్రం 06:00 గంటల నుండి మందమర్రిలోని ఎస్.సి. హైస్కూల్ మైదానంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కూడా జరగనుంది. సింగరేణి ఉత్తమ ఉద్యోగులకు గణంగా సన్మాన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమాలలో. ఎస్ ఓ టు జి ఎం ప్రసాద్,ఏఐటీయూసీ మందమర్రి, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధ్యక్షులు రమేష్, కేకే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, పర్సనల్ అశోక్, కిరణ్ కుమార్, ఏఐటీయూసీ రామకృష్ణ పూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ,సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు కౌన్సిలర్ మంజుల భరోసా ఆర్థిక సాయం అందజేత

### 23 వ వార్డులో కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు



**హుజూర్ నగర్ మే 02 (నేటి మనదేశమ్):** హుజూర్ నగర్ పట్టణ శ్రీనగర్ కాలనీ 23 వ వార్డులో కౌన్సిలర్ మానవత్వాన్ని చాటుకున్నారు. వార్డు పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను మంగళవారం వార్డ్ కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.?ఇటీవలే గుండె జబ్బుతో బాధపడుతూ అత్యంత క్లిష్టమైన బైపాస్ సర్జరీ (గుండె ఆపరేషన్) చేయించుకున్న వార్డు నివాసి చిట్యాల ఉపేందర్‌ను 23 కౌన్సిలర్ మంజుల వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కుటుంబ భారాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా,వార్డులోని నిరుపేద డయాలసిస్ పేషెంట్ షేక్ చాంద్ పరిస్థితిని తెలుసుకుని కౌన్సిలర్ వారిని కూడా పరామర్శించారు. నిరంతరం వైద్యం చేయించుకుంటూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సదరు రోగికి తన వంతు సహాయంగా నగదును అందజేశారు.?"వార్డు ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండటమే నా ప్రథమ కర్తవ్యం. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యం కోసం ప్రభుత్వం నుండి అందే సహాయంతో పాటు,నా వంతుగా ఎల్లప్పుడూ అండగా ఉంటాను." అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**మందమర్రి మే 02 (నేటి మనదేశమ్):** మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణం పూర్తి అయిన ఇళ్లను గ్రామ సర్పంచ్ రామటంకి శ్రీలత తిరుపతి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ కలసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమం కొరకు పాటుపడుతుందని అన్నారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో పేదవాడికి కనీసం ఒక ఇల్లు కూడా కట్టించిన దాఖలాలు లేవని అన్నారు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒకరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్ కార్యదర్శి రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్‌నగర్ మే 02 (నేటి మనదేశమ్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన కర్తవ్యమని ఆమె సూచించారు. ప్రజా సంక్షేమం, మహిళల భద్రత, యువతలో అవగాహన, సైబర్ నేరాలపై చైతన్యం కల్పించడం వంటి అంశాల్లో పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో ముందుకు సాగాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, బాలాజీ, ఏఓ రుక్మిణీబాయి, ఆర్ఐలు కృష్ణయ్య, నాగేష్, అశోక్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్‌నగర్ మే 02 (నేటి మనదేశమ్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అమరవీరులకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తి, బలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించడం, ప్రజలకు సుసంపన్నమైన జీవనాన్ని అందించడం ద్వారా వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రం సాధించిన ప్రతి విజయానికి అమరవీరుల త్యాగాలే పునాదిగా నిలిచాయని, వారి సేవలను తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదన్నారు. అమరవీరుల కలల తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి ఆశయ సాధన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ





**నారాయణ్‌పేట,మహబూబ్‌నగర్ మే 02 (నేటి మనదేశమ్):** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడలు, పాడి పరిశ్రమ అభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్యశాఖ, యువజన సేవల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ వినీత్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# మహారాష్ట్రలో మహిళా కార్మికుల పోరాటం



మహారాష్ట్ర : పెండింగ్‌లో ఉన్న బకాయిలు, గౌరవ వేతనాల చెల్లింపులో జాప్యానికి నిరసనగా .... పలు నెలలుగా చెల్లించకుండా ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సోమవారం మహారాష్ట్రలోని ఆజాద్ మైదాన్‌లో భారీ ఆందోళన చేపట్టారు. తమ సేవలను క్రమబద్ధీకరించాలని, శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని, బకాయి ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ... మహారాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు మూడు రోజుల నిరసనను ప్రారంభించారు. మంగళవారం రెండో రోజు నిరసన కొనసాగుతోంది. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో, సమీకృత శిశు అభివృద్ధి సేవలు, చీఎవీ, ్రావీ పోషణ్ కార్యక్రమంతో సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సుమారు 8,000 మంది కార్మికులు పాల్గొన్నారు. కీలకమైన ఆరోగ్య, పోషకాహార, విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ, తమను తాత్కాలిక కార్మికులుగా పరిగణిస్తూ, ఉద్యోగ ప్రయోజనాలను నిరాకరిస్తున్నారని నిరసనకారులు ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, సామాజిక భద్రతా ప్రయోజనాలు, జీతాల సకాల చెల్లింపును డిమాండ్ చేశారు. చాలా మంది ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఆశా కార్యకర్తలకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించలేదు అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు శుభా షమీమ్ తెలిపారు. జూన్ 3 న నిరసన ముగిసేలోపు రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చడంలో విఫలమైతే, తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని యూనియన్లు హెచ్చరించాయి. యూనియన్లు నెలకు కనీస వేతనం రూ.30,000, గ్రాట్యుటీ, పెన్షన్, కాంట్రాక్టు సిబ్బందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. దశాబ్దానికి పైగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వైద్యులు, నర్సులు, అత్యవసర వైద్య సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని చీఎవీ ఉద్యోగులు డిమాండ్ చేశారు. యూనియన్ ప్రతినిధులు మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అదితి తట్కరే, ఉన్నతాధికారులతో సమావేశమైన కొద్ది రోజులకే ఈ నిరసన జరిగింది. గ్రాట్యుటీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంటర్నెట్ సౌకర్యాల వంటి కొన్ని డిమాండ్లకు ప్రభుత్వం మద్దతు తెలిపినప్పటికీ, క్రమబద్ధీకరణ లేదా వేతన సవరణపై ఎలాంటి హామీ ఇవ్వలేదని యూనియన్లు తెలిపాయి.

# కువైట్‌పై దాడులను ఖండించిన ఇయు వ్యతిరేకించిన ఇరాన్



టెహ్రాన్ : ఇటీవల ఇరాన్ కువైట్‌పై దాడులు చేసింది. ఈ దాడుల్ని యూరోపియన్ యూని యన్ ఖండించింది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి దాడులు చేసిందని తీవ్రంగా ఆరోపించింది. అయితే ఇరాన్ ఖండనను ఇరాన్ వ్యతిరేకించింది. ఇయు ప్రకటనపై ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో తీవ్రంగా విమర్శించింది. కాగా, 'పొరుగు దేశాల్లోని స్థావరాల నుండి అమెరికా జరిపిన దురాక్రమణకు వ్యతిరేకంగా తమను తాము రక్షించుకునేందుకు ఆత్మరక్షణ హక్కును వినియోగించుకున్నందుకు ఇరాన్‌ను నిందిస్తూ యూరో పియన్ యూనియన్ ప్రకటన చేసింది. ఈ ప్రటకన పక్షపాత ధోరణికి ఒక చక్కటి ఉదా హరణ. ఇది కపటమైనది.. నిర్లక్ష్య పూరిత మైనది. తాను ఎప్పట నుంచో సమర్థిస్తున్నామని చెప్పుకుంటున్న చట్టబద్ధ పాలనకు, ఐక్య రాజ్యసమితి చార్టర్ సూత్రా లకు ఇయు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధమైన దాడులకు ప్రతిస్పందించేవారిని నిందిస్తూ, దురాక్రమణదారులను బుజ్జగించడం అది మానుకోవాలి' అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ సోమవారం ఎక్స్‌పోస్టులో పేర్కొన్నారు.

# కేరళలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు

## ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ



న్యూఢిల్లీ : కేరళకు జూన్ 4వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రుతుపవనాల రాకతో అక్కడ అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. దీంతో జూన్ 2 నుండి 5 వరకు పలు జిల్లాలకు ముందస్తుగా మంగళవారం ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మలప్పురం, కొజికోడ్, వయనాడ్ జిల్లాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక మిగిలిన 11 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. కాగా, తిరువనంతపురం, కొల్లాం మినహా దాదాపు అన్ని జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం, ఈదురు గాలులతో కూడిన ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా అంచనా వేసింది. జూన్ 2–6 మధ్య రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షం కురుస్తుంది. గంటకు 40 కి.మీ నుంచి 50 కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని ఐఎండి అంచనా వేసింది. భారత వాతావరణ శాఖ బుధవారం నాలుగు జిల్లాలకు, గురువారం ఎనిమిది జిల్లాలకు, శుక్రవారం ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మిగిలిన జిల్లాలను ఎల్లో అలర్ట్‌గా ప్రకటించింది. 11– 20 సి.మీ మధ్యలో కురిసిన వర్షపాతాన్ని ఆరెంజ్ అలర్ట్‌గా, 6–11 సి.మీ మధ్య కురిసిన వర్షపాతాన్ని ఎల్లో అలర్ట్‌గా సూచిస్తుంది.

# సీబీఎస్ఈ పోర్టల్‌పై లక్షకుపైగా సైబర్‌దాడి యత్నాలు




దిల్లీ: సీబీఎస్ఈ విద్యార్థుల రీవాల్యుయేషన్ దరఖాస్తుల ప్రక్రియ కొన సాగుతోంది. ఈ క్రమంలో తమ పోర్టల్‌పై సైబర్ దాడి యత్నాలు జరిగాయని సీబీఎస్ఈ బోర్డు వెల్లడించింది. మధ్యాహ్నం 3గంటల సమయంలో 16 వేల మంది విద్యార్థులు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. ఈ సమయంలోనే కొందరు డినయల్–ఆఫ్–సర్వీస్ అనే విధానంతో దాడికి ప్రయత్నించారని, దీని వల్ల రెండు నిమిషాల వ్యవధిలోనే పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడానికి దాదాపు 15 లక్షల మంది ప్రయత్నించారని తెలిపింది. ఫైళ్లలోకి అనధికారికంగా ప్రవేశించడానికి లక్షకుపైగా సైబర్‌దాడుల ప్రయత్నాలు జరిగినట్లు తమ సిస్టమ్ గుర్తించిందని తెలిపింది. ఈ సైబర్ దాడులు జరిగినప్పటికీ.. ప్రస్తుతం పోర్టల్ పనిచేస్తూనే ఉందని, విద్యార్థుల దరఖాస్తులను ప్రాసెస్ చేస్తోందని సీబీఎస్ఈ తెలిపింది. ఈ పోర్టల్‌లో ఒకేసారి 8,000 మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సామర్థ్యం ఉందని వెల్లడించింది. సాంకేతిక బృందాలు ఈ ప్లాట్‌ఫామ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని.. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందిస్తున్నాయని తెలిపింది. విద్యార్థులు ఎలాంటి అంతరాయం లేకుండా సేవలను పొందగలిగేలా తమ బృందాలు కృషి చేస్తున్నాయని పేర్కొంది. సీబీఎస్ఈ 12వ తరగతిలో కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) పద్ధతి కారణంగా తమ సమాధాన పత్రాలు తారుమారయ్యాయంటూ కొందరు విద్యార్థులు ఆందోళనలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే దీనిపై స్పందించిన బోర్డు విద్యార్థులకు జవాబు పత్రాల స్కానింగ్ కాపీలను అందిస్తామని, వాటిని సరిచూసుకొని రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. ఈ రీవాల్యుయేషన్ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకునే పోర్టల్‌పైనే తాజాగా సైబర్ దాడి జరిగినట్లు సీబీఎస్ఈ వెల్లడించింది.

డినయల్–ఆఫ్–సర్వీస్ అంటే? : ఇదో మాల్వేర్. ఇందులో సైబర్ దుండగులు ఒకటి లేదా పలు కంప్యూటర్ల నుంచి ఏదైనా వెబ్‌సైట్‌కు వచ్చేందుకు యత్నిస్తారు. ఈ మాల్వేర్ ఒక్కసారిగా టార్గెట్ చేసిన వెబ్‌సైట్‌ను లక్షలమంది యాక్సెస్ చేసేందుకు వస్తున్నట్టుగా చూపిస్తుంది. దీంతో టార్గెట్ చేసిన వెబ్‌సైట్ అంత ట్రాఫిక్ అందుకోలేక ఆ సర్వర్ నిలిచిపోతుంది. అయితే సీబీఎస్ఈ ఈ దాడులను సమర్థంగా అడ్డుకుంది.

# నేను లేకపోతే జైల్లో ఉండేవాడివి..

## నెతన్యాహుపై ట్రంప్ ఫైర్



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫైర్ అయినట్లు తెలుస్తోంది. తాను లేకపోతే ఇప్పటికే జైల్లో ఉండే వాడివంటూ నెతన్యాహుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసినట్లు సమాచారం. లెబనాన్‌లోని హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ సైనిక చర్యల విషయంపై నెతన్యాహును ట్రంప్ మందలించినట్లు అమెరికా అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అక్కడి మీడియాలో కథనాలు వస్తున్నాయి. బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలను ఖాళీ చేయాలని అక్కడి ప్రజలను ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. అయితే, లెబనాన్‌పై దాడులు చేస్తే అమెరికాతో చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ బెదిరించింది. ఈ క్రమంలో నెతన్యాహుతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. టెల్‌అవీవ్ చర్యలు.. ఇరాన్‌తో దౌత్య ప్రయత్నాలను దెబ్బతీస్తున్నాయని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను పెంచుతున్నాయని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారనేది ఆ మీడియా కథనాల సారాంశం. 'నువ్వు పిచ్చివాడివి. నేను లేకుంటే నువ్వు జైలులో ఉండేవాడివి. నేను నిన్ను కాపాడుతున్నా. ప్రస్తుతం అందరూ నిన్ను ద్వేషిస్తున్నారు. నీ చర్యల వల్ల ఇజ్రాయెల్‌ను కూడా ఇష్టపడటం లేదు' అని నెత న్యాహుపై ట్రంప్ మండిపడినట్లు అవి పేర్కొన్నాయి. అదే సమయంలో 'అసలు నువ్వు ఏం చేస్తున్నావు..?' అంటూ ఇజ్రాయెల్ ప్రధానిపై ట్రంప్ గట్టిగా అరిచినట్లు వెల్లడించాయి. ఈ సందర్భంగా నెతన్యాహు నిర్ణయాలను కూడా ప్రశ్నించారని పేర్కొన్నాయి. ఒక హెజ్‌బొల్లా కమాండర్‌ను హతమార్చేందుకు టెల్‌అవీవ్ చేస్తున్న సైనిక చర్యల్లో అనేకమంది లెబనీస్ పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ఆందోళన వ్యక్తంచేసినట్లు కూడా వెల్లడించాయి. ఇక, నెతన్యాహుతో సానుకూలమైన సంభాషణ జరిగిందని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు ద్వారా వెల్లడించారు. బీరుట్ వైపు ఇజ్రాయెల్ దళాలు వెళ్లవని హామీ ఇచ్చారు. ఈమేరకు హెజ్‌బొల్లా నాయకులతోను మాట్లాడినట్లు ట్రంప్ తెలిపారు. ఇజ్రాయెల్‌పై సైనిక కాల్పులను ఆపేందుకు వారు అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ కూడా వారిపై కాల్పులకు దూరంగా ఉంటుందని వెల్లడించారు. అయితే, నెతన్యాహు ప్రకటన ఇందుకు భిన్నంగా ఉంది. ఇజ్రాయెల్ నగరాలు, పౌరులపై దాడులు కొనసాగితే హెజ్‌బొల్లాను లక్ష్యంగా చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ట్రంప్‌నకు కూడా తెలియజేసినట్లు పేర్కొన్నారు.

# మే నెలలో పాకిస్థాన్‌లో 27 శాతం పెరిగిన ఉగ్రవాద దాడులు




ఇస్లామాబాద్ : ఏప్రిల్ నెల కంటే మే నెలలో పాకిస్తాన్ ఉగ్రవాద ప్రేరేపిత హింస 27 శాతం పెరిగిందని తాజాగా థింక్ ట్యాంక్ నివేదిక వెల్లడించింది. కొద్దికాలం పాటు సాపేక్ష క్షీణత తర్వాత, మే నెలలో మిలిటెంట్, ఉగ్రవాద గ్రూపులు తిరిగి పుంజుకున్నాయని పాకిస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ (పిఐసిఎస్ఎస్) సోమవారం విడుదల చేసిన నెలవారీ భద్రతా అంచనా నివేదిక పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం ఒక్క మే నెలలోనే 128 ఉగ్రదాడులు జరిగాయి. ఏప్రిల్‌లో 101 దాడులు జరిగాయి. దీంతో ఏప్రిల్ నెలకన్నా.. మే నెలలో జరిగిన ఉగ్రదాడులు 27 శాతం మేర పెరిగాయని ఈ నివేదిక తెలిపింది. ఈ దాడుల వల్ల మేలో 71 మంది పౌరులు, 68 భద్రతా సిబ్బంది, శాంతి కమిటీలకు చెందిన ఆరుగురు మృతి చెందారు. ఇక 147 మంది పౌరులు, 35 మంది భద్రతా సిబ్బంది, ముగ్గురు శాంతి కమిటీ సభ్యులు గాయపడ్డారు. ఏప్రిల్ నెలతో పోలిస్తే మే నెలలో పౌరులు అత్యధిక మంది మృతి చెందారు. ఏప్రిల్‌లో 37 మంది చనిపోతే.. మే నెలలో 71 మంది.. సుమారు 92 శాతం మేర పౌరుల మరణాల రేటు పెరిగింది. ఇక భద్రతా సిబ్బంది ఏప్రిల్‌లో 28గా ఉంటే.. మేకి 68 మంది మృతి చెందారు. వీరి మరణాల రేటు 143 శాతం పెరిగింది. పాకిస్తాన్‌లో మే నెలలో ఆరు ఆత్మాహుతి దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ దాడుల్లో 34 మంది సెక్యూరిటీ సిబ్బంది, 9 మంది పౌరులు మృతి చెందారు. ఈ ఏడాది మార్చి– ఏప్రిల్ నెలల్లో ఒక్కొక్కటి మాత్రమే నమోదైంది. దీనిబట్టి చూస్తే ఉగ్రవాద గ్రూపులు పాల్పడే ఆత్మాహుతి దాడులు కూడా పెరిగాయని అర్థమౌతుంది. ప్రత్యేకించి ఉగ్రదాడుల్లో బలూచిస్తాన్‌లోనే అత్యధికంగా ఉగ్రదాడులు జరిగాయి. ఏప్రిల్ నెలలో 34 దాడులు జరిగితే.. మే నెల్లో ఈ ప్రావిన్స్‌లో 71 ఉగ్రదాడులు జరిగాయి. క్రితం నెలతో పోలిస్తే 109 శాతం పెరుగుదల నమోదైందని ఈ నివేదిక వెల్లడించింది. బలూచిస్తాన్‌లో కిడ్నాప్‌లు కూడా ఎక్కువగా జరుగుతాయి.

దేశవ్యాప్తంగా కిడ్నాప్‌ల సంఖ్య 54 అయితే.. ఒక్క బలూచిస్తాన్‌లోనే 52కి చేరడం గమనార్హం. పాకిస్తాన్లో ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగినప్పటికీ.. భద్రతా దళాలు యాంటీ టెర్రరిజం ఆపరేషన్స్‌ని ముమ్మరం చేశాయి. పిఐసిఎస్ఎస్ నివేదిక ప్రకారం భద్రతా దళాలు తీవ్రవాదుల్ని 270 మందిని చంపాయి. 15 మందిని అరెస్టు చేశాయి.

హతమైన వారిలో ఫటా జిల్లాలో 128, ఖైబర్ ఫంక్తున్‌ఖ్వా 62, బలూచిస్తాన్ 71, ఒకరు పంజాబ్ ప్రావిన్స్‌లో ఉన్నారు.

# ఇరాన్ అధ్యక్షుడి రాజీనామా?



దుబాయ్: ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ రాజీనామా చేసినట్లు తెలిసింది. ఆయన తన రాజీనామా లేఖను సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీకి పంపినట్లు సమాచారం. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) తీరుతో కలత చెంది ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం తీసుకునే కీలక నిర్ణయాల నుంచి తప్పించడంతోనే ఆయన వైదొలగాలని భావించినట్లు ఇరాన్ వర్గాలను ఉటంకిస్తూ ఫాక్స్ న్యూస్ ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుత పరిస్థితుల్లో తాను చట్టబద్ధ బాధ్యతలను నిర్వహించ లేకపోతున్నట్లు తన రాజీనామా లేఖలో పెజెష్కియాన్ పేర్కొన్నట్లు తెలిసింది. ఆయన రాజీనామా లేఖను ఖమేనీ ఆమోదించిందీ లేనిదీ తెలియరాలేదు. అయితే ఈ వార్తలను అధ్యక్షుడి కార్యాలయం ఖండించింది. ఇది ఆధారం లేని వార్తని, ప్రచారం కోసం పాకులాడే ఓ యువకుడు లేవనెత్తిన ప్రచారంగా దీనిని అధ్యక్షుడి కార్యాలయ సమాచార ప్రతినిధి సయ్యద్ మెహదీ స్పష్టం చేశారు.

# శత్రువులపై కందిరీగల దండు

## రూ.5లక్షల కోట్లతో డ్రోన్లు సిద్ధం చేస్తున్న అమెరికా



ఇరాన్‌తో యుద్ధంలో డ్రోన్ల తాకిడికి ఎదురుదెబ్బలు తిన్న అమెరికా ఇప్పుడు దిద్దుబాటు చర్యలు చేపట్టింది. తన అమ్ములపొదిలోకి భారీఎత్తున చౌకబారు డ్రోన్లను చేర్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఏకంగా రూ.5 లక్షల కోట్ల వరకు వెచ్చించనున్నట్లు ఆ దేశ మీడియా కథనంలో పేర్కొంది.

ఈ క్రమంలో వివిధ కంపెనీలు, డ్రోన్ రేసర్లు ప్రారంభించిన స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడంపై దృష్టిపెట్టింది. దీంతోపాటు పెంటగాన్‌కు అవసరమైన డ్రోన్లు తయారుచేసే సంస్థలను ఎంపిక చేసేందుకు పోటీ పెట్టింది. దీనికి 'డ్రోన్ డామినెన్స్' అనే పేరును ఖరారు చేసింది. ఈ పోటీ ద్వారా కంపెనీలకు 1.1 బిలియన్ డాలర్లు సమకూర్చి 3,00,000 డ్రోన్లను తయారుచేయిస్తోంది. కాలిఫోర్నియాకు చెందిన నీరోస్ కంపెనీ, బ్రిటన్‌కు చెందిన స్కైకట్లర్స్ ఈ రకం డ్రోన్ల తయారీ రేసులో ముందంజలో ఉంది.

ఇప్పటికే ట్రంప్ కార్యవర్గం 54.6 బిలియన్ డాలర్లు (రూ.5 లక్షల కోట్లకు పైగా) వచ్చే ఏడాది రక్షణ బడ్జెట్ నుంచి సమకూర్చుకొనేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు పెంటగాన్ మొదలుపెట్టిన పోటీల్లో పరీక్షించిన డ్రోన్లు ఒక్కోటి సుమారు 5,000 డాలర్లు మాత్రమే. యుద్ధంలో వీటిని కోల్పోయినా పెద్దగా నష్టం ఉండకుండా చూసుకొంటోంది. ఈ పోటీలకు వచ్చిన డ్రోన్లను సైనిక సిబ్బంది వాస్తవ యుద్ధ రంగ పరిస్థితులకు అనుగుణంగా పరీక్షిస్తున్నారు. ఈ క్రమంలో సుదూర లక్ష్యాలు, నిర్మాణాల్లో ఉండే టార్గెట్లపై ప్రయోగించారు. ఇప్పటివరకు జరిగిన తొలిరౌండ్‌లో 26 కంపెనీలు పోటీపడగా, బ్రిటన్‌కు చెందిన స్కైకట్లర్ విజేతగా నిలిచింది. దీనికి ఈ కంపెనీకి 2,500 డ్రోన్ల తయారీకి ఆర్డర్ లభించింది.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ సాధన: డా. జిల్లెల చిన్నారెడ్డి**



**న్ాగర్‌కర్నూల్ మే 02 (నేటి మనదేశమ్):** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర 13వ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, తెలంగాణ రాష్ట్ర సాధన అనేక ఉద్యమాలు, త్యాగాలు, పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలు, శ్రీమతి సోనియా గాంధీ సహకారంతోనే స్వరాష్ట్ర కల సాకారమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్న ఆయన, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాదని తెలిపారు. యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి సంక్షేమ పథకాల అమలుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని వివరించారు. విద్య, ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ గీతాలపై ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## జయశంకర్ ఆశయాలతో తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలి: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,పట్టణం మే 02 (నేటి మనదేశమ్):** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకం, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తన 16వ ఏట నుంచే తెలంగాణ ఆవశ్యకతను వివరిస్తూ ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడిగా ఆయనను స్మరించారు. తెలంగాణ ఉద్యమాన్ని 14 సంవత్సరాల పాటు అహింసా మార్గంలో నడిపించి రాష్ట్ర సాధనకు కృషి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. జయశంకర్ రచనలు, ఆలోచనలు కేసీఆర్‌కు స్ఫూర్తినిచ్చాయని, రాష్ట్ర సాధనతో పాటు తొమ్మిదేళ్ల పాటు సుపరిపాలన అందించారని పేర్కొన్నారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసిన నిరంజన్ రెడ్డి, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ఉపాధి హామీలు తదితర అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.

తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సామాజిక భద్రత కలిగించాలి

**ఐ ఎఫ్ టి యు నాయకులు.... మంగీలాల్**

**'12 ఏళ్ల తెలంగాణ... మారని కాంట్రాక్ట్ కార్మికుల బతుకులు'**

**అమరవీరులకు ఐఎఫ్‌టీయూ ఘన నివాళి: మణుగూరులో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆవేదన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూన్ 2: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు: తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు ఐఎఫ్‌టీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తెలంగాణ పోరాట అమరవీరులకు ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ "రాష్ట్రం సాధించిన ప్రగతిలో అసంఘటిత రంగ కార్మికుల జీవన ప్రమాణాలు ఇంకా పూర్తిస్థాయిలో మారలేదు. కాంట్రాక్ట్ కార్మికులు, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారులు, గిరిజనులు నేటికీ ఆర్థిక అసమానతలు, సామాజిక భద్రత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అసంఘటిత కార్మికుల ప్రధాన సమస్యలు:** 1. ఆర్థిక అభద్రత: కనీస వేతనాలు సక్రమంగా అందకపోవడం, ద్రవ్యోల్బణానికి తగ్గట్లు ఆదాయం పెరగకపోవడంతో కుటుంబాలు సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. 2. సామాజిక భద్రత లేకపోవడం: ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల వృద్ధాప్యంలో దిక్కులేని పరిస్థితి. 3. ఆరోగ్యం, విద్య: కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య, కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం అందక అదనపు భారం పడుతోంది. 4. లి ఓబి కంపెనీలలో ఉపాధి కోసం స్థానికులు పోరాటం చేయాల్సిన దుస్థితి "తెలంగాణ అభివృద్ధి ఫలాలు అసంఘటిత వర్గాల చివరి స్థాయి వరకు చేరినప్పుడే ఆవిర్భావ దినోత్సవానికి పరిపూర్ణమైన అర్థం వస్తుంది. ఇకనైనా ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు అసంఘటిత కార్మికుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలి" అని మంగీలాల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ కాంట్రాక్ట్ కార్మికులు కే. గురుమూర్తి, జి. నాగేశ్వరరావు, కే. వెంకటనారాయణ, కే. నాగేశ్వరరావు, ఎం. హౌసింగ్, ఎం. సాంబశివరావు, ఐ. గోపి, జి. సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగానికి ప్రతిక తెలంగాణ స్వరాష్ట్రం

**మానకొండూర్ జూన్ 2 నేటి మన దేశమ్** తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలలో,వివిధ పార్టీ ఆఫీసులలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక లో జాతీయ జెండా ను ఆవిష్కరించి తెలంగాణ గేయాన్ని ఆలపించారు. దశాబ్దాల పోరాటం తర్వాత భారతదేశంలోని 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించింది. విద్యార్థులు,ఉద్యోగులు,రైతులు,లక్షలాది మంది చేసిన



ఉద్యమం,దేశ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచింది. నీళు ,నిధులు,నియామకాలు అనే నినాదంతో ప్రారంభమైన ఈ పోరాటం చివరకు తెలంగాణ కలను నిజం చేసింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో వీరుల త్యాగాలు మరువలేనివని,రాష్ట్ర పోరాటంలో అమరవీరుల త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ లో ప్రభుత్వం అధికారికంగా ప్రతి ఏటా జూన్ 2 న ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. మానకొండూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో విజయ్ కుమార్,శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయంలో సురేఖ,తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేవి అని స్వరష్ట పోరాటంలో వారి త్యాగాల వల్ల ఏర్పడ్డ మరింత అభివృద్ధి చెంది అభివృద్ధి ప్రగతి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గణంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూన్ 2: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంజాతీయ జెండా ఎగురవేసిన ఏఐటీయూసీ మండలం గౌరవ అధ్యక్షులు జక్కుల రామచంద్రరావు :అశ్వాపురం మండలం, ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని, సకల జనులు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని, దీనిని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ను మంగళవారం నాడు సిపిఐ పార్టీ కార్యాలయం లో జాతీయ జెండాను ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు జక్కుల రామచంద్రరావు. జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఆనాడు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వివక్ష చూపిందని, నీళు ్ళ నిధులు నియామకాలు ఇవ్వకుండా వెనుకబాటు గురి చేసిందని ,1969 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని ఆనాడు వేలాదిమంది విద్యార్థులు ఉద్యమం ప్రారంభమై అనేకమంది ఉద్యమాలతో ప్రాణాలు కోల్పోయారని, కొందరు స్వార్థపరులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని తాకట్టు పెట్టారన్నారు. మలి దశలో జరిగిన ఉద్యమంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారని, ఉవేతున సాగిన ఉద్యమంలో సకల జనులు, అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు పోరాటాలు కొనసాగించార ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాదిమంది తమ ప్రాణాలు సైతం కోల్పోయారని, అనేకమంది ఉద్యమ బాట పట్టి పోరాటం కొనసాగించారన్నారు. సిపిఐ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కొనసాగించామన్నారు. జాతీయ పార్టీ అయి కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తీర్మానం చేసి, ప్రత్యక్ష ఆందోళనలు కొనసాగించామన్నారురాష్ట్రం ఆవిర్భవించి 13 సంవత్సరాలైనా అమరులైనటువంటి కుటుంబాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కనీసం ఉద్యమకారులను గుర్తిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కమిటీ వేసిందని, ఆ కమిటీ ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి, అమరుల వీరుల కుటుంబాలను ఆదుకోవాలని, నిరుద్యోగ యువత కోసం సడలింపు ఇవ్వాలని (వయోపరిమితి పెంచాలని), తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, రాయపూడి రాజేష్, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శులు మేలాపుర సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ డీసీసీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మహబూబ్‌నగర్,మే 02 (నేటి మనదేశమ్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారం. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్, దేవరకద్ర ఎమ్మెల్యే జి.ఎం.ఆర్. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి జిల్లాలోని పలు ప్రజా సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి, వేముల కృష్ణయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసుల రాజు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కామారెడ్డి,జూన్ 02.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** జుక్కల్ మరియు పెద్ద కొడప్గల్ మండల కేంద్రాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,జూన్ 02.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** ఆదిలాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళుర్పించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెళ్ళాకట్టలేనివాని అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం శుబిక్షంగా తీర్చిదిద్దడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మున్సిపాల్ చైర్మన్ బండారి అనూష సతీష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్ స్వాతి కాంలే, ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్, సుజాత, కృష్ణ రెడ్డి, అనిల్, కొండా గంగాధర్, బాబన్న, తతిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం..



**కొమురం ఆసిఫాబాద్,జూన్ 02(నేటి మనదేశమ్ ప్రతినిధి)** ::: జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమన్నారు. వారి పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ సేవా పథకాలు అందజేశారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కిష్టయ్యకు ఘన నివాళులు



**కామారెడ్డి,జూన్ 02.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాంతంలోని కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు అయినటువంటి కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి అభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . మలి దశ తెలంగాణ ఉద్యమం ఉధృతమైన సందర్భంలో కిష్టయ్య కానిస్టేబుల్ గా కామారెడ్డి విధులు నిర్వహిస్తూ, ఆంధ్రపాలకుల పాలనలో వారు చేస్తున్న ఆకృత్యాలకు విధిస్తున్న నిర్బంధాలకు చలించి, కానిస్టేబుల్ గా తెలంగాణ ఉద్యమకారులను చెదరగొట్టలేక,విధులు నిర్వర్తించలేక తీవ్ర మనస్తాపం చెంది డ్యూటీలో ఉండగానే సెల్ టవర్ ఎక్కి తుపాకీతో కాల్చుకొని అమరుడు అవ్వడం జరిగింది. శ్రీకాంత్ చారి మరణానికి మూడు రోజుల ముందే మరణించినటువంటి కానిస్టేబుల్ కిష్టయ్యను తెలంగాణ మలిదశ తొలి ఉద్యమకారుడిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని చరిత్రలో తన పేరు తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గ్యార అఖిల, కొత్తపల్లి లలిత చిట్టిబాబు,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,సభావత్ వినోద్ నాయక్,ఆర్మీ జవాన్ నరేందర్,మదన్, ప్రశాంత్,దేవరాజు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు కు శుభాకాంక్షలు తెలిపారు డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్



**కామారెడ్డి,జూన్ 02.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వ బిసి వెల్ఫేర్ సలహాదారులు హనుమంతరావు ని కామారెడ్డి పట్టణంలో డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## రైతుల పట్ల వివక్షత చూపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ... రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.. ఏఐకేఎంఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూన్ 2: (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేట్ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు:ఏఐకేఎంఎస్ రాష్ట్ర నేత కోటేశ్వరరావు రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షత చూపుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు దొందు దొందేనని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి కోటేశ్వరరావు , (ఏఐకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐకే ఎంఎస్ 2 మహాసభ కామ్రేడ్ నంబూరి సీతారామారావు నగర్ లో జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ తుపాకుల నాగేశ్వర అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో వక్తలుగా పాల్గొన్న వి కోటేశ్వరరావు గారు, మండల వెంకన్న మాట్లాడుతూ పాలకులు అధికారంలోకి రావడం కోసం ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చారని ఏ ఒక్క పాలకుడు రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయలేదని వారు పిలుపునిచ్చారు. గత 12 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తామని స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తామని చెప్పి అసలు ఎంఎస్పీని అమలు చేయడం లేదని వారు అన్నారు. అంతేకాకుండా అమెరికా నుండి అధిక మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న పత్తి మరియు ఇతర వాటికి సుంకం లేకుండా చేయడం మనదేశంలో పండించే పత్తి ఎకరానికి ఐదు కింటాలే కొంటామని మన ప్రభుత్వం ప్రకటించడం ఇదంతా కూడా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం కుట్ర పన్నుతున్నారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తడిసిన పంటతో సహా మొత్తం కొంటామని చెప్పి ఇప్పటివరకు ధాన్యాన్ని కొనకుండా మార్కెట్లో ఉన్న పత్తి మొక్కజొన్న వరిని లారీలు లేవని పేరు తోటి నిల్వచేసి బయట దళారీలకు తక్కువ రేటుకు అమ్ముతున్నారని ఇది ఒక దందా నడుస్తుందని వారు అన్నారు. రైతుల గురించి రైతు సమస్యల గురించి వారు పడుతున్న కష్టాల గురించి మాట్లాడితే రాష్ట్రం మీద కేంద్రం కేంద్రం మీద రాష్ట్రం చెప్పుకోవడమే సరిపోతుంది తప్పితే నిజంగా రైతంగాన్ని అభివృద్ధిపరిచే చర్యలు ఒక్కటి కూడా లేవని ఈ రెండు ప్రభుత్వాలు దొంగ దొంగ వ్యవహరిస్తున్నాయని వారు అన్నారు కిందిస్థాయిలో వివాదాలు ఉన్నట్టుగా శత్రుత్వంగా నటిస్తున్న కేంద్ర స్థాయిలో మాత్రం స్నేహం సంబంధాన్ని కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు. ఈ మహాసభ కి ముందుగా కామ్రేడ్ తుపాకులు నాగేశ్వరావు జెండా ఆవిష్కరణ చేయగా అమరవీరుల సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి ఏ చంద్రారెడ్డి ప్రవేశపెట్టారు. ఏఐకేఎంఎస్ పోరాటాల ఫోటో ఎగ్జిబిషన్ఏఐకేఎంఎస్ జిల్లాలో చేసిన ఉద్యమ కార్యకలాపాలను ఫోటో ఎగ్జిబిషన్ ను ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కే ఉమర్,కుంజా కృష్ణ,సుర్ణపాక నాగేశ్వరరావు, కొమరం సత్యనారాయణ,కల్తి వెంకటేశ్వర్లు, పూణెం రంగన్న,ఎదలపల్లి సత్యం,ఎట్టి నరసింహారావు,ముసలి సతీష్,జక్కుల రాంబాబు,గడ్డం లాలయ్య,వైయస్ రెడ్డి,పావురాల లాలయ్య, గుగులోతు రామచంద్రు,ప్రణయ్ కుమార్,మెస గోపాల్,ఆదిలక్ష్మి,రాజమ్మ, నాగమణి,మాలు,గొగ్గల రాజు,జగ్గన్న, సదన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో అంగరంగ వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఐటీడీఏ పిఓ**

**గిరిజన సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ కృషి : పిఓ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేటి మనదేశమ్),**సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణాను 29వ రాష్ట్రంగా సాదించుకొని 12 వసంతాలు పూర్తిచేసుకుని 13వ వసంతంలోకి చేరుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్తూపం కు నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహం కు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి మరియు జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి మీడియా మిత్రులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూభద్రాది కొత్తగూడెం జిల్లా ఏజన్సీ ప్రాతంలోని ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగు నీరు, త్రాగు నీరు, స్వయం ఉపాది తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందున ఎంతో సంతోషిస్తున్నానని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక 13 వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించే అవకాశం కల్గినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, ఏపీ ఓ పవర్ వేణు, ఏటీడీవో పీసా అధికారి అశోక్, ఏడీఎంహెచ్వో సైదులు, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఆర్టీవో వెంకట పుల్లయ్య, ఏవో సున్నం రాంబాబు, ఎల్ టి ఆర్ డి టి మణిధర్, ఏసీఎంఓ రమేష్, జి సి డి ఓ అలివేలు మంగ తాయారు, జేడీఎం హరికృష్ణ, సిడిపిఓ రాజకుమారి, మేనేజర్ ఆదినారాయణ మరియు ఐటిడిఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటోరియంను సందర్శించి పరిశీలించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



**కామారెడ్డి,జూన్ 02.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**జుక్కల్ మండల కేంద్రంలోని అడిటోరియంను సందర్శించి పరిశీలించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, ఆ భవనాన్ని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావడానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ కార్మికుల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఉపాధి హామీ పథకం ప్రారంభమై 20 సంవత్సరాలు పూర్తయ్యాయని, గ్రామీణ పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులను తగ్గించి, గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా లక్షలాది కుటుంబాల జీవనోపాధి మెరుగుపడిందని తెలిపారు. ఉపాధి హామీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శిస్తూ, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు.

## రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తేనే అమరవీరులకు నిజమైన నివాళి.. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూన్ 2: అశ్వారావుపేట నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి.. ఘని)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రి మున్సిపల్ కార్యాలయాలలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు ఈ క్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ నేపథ్యంలో స్వాతంత్ర సమరయోధులు రాష్ట్రం సిద్ధించడానికి విశేష కృషి చేసిన పెద్దల ఫోటోలకు పూలాభిషేకం చేసి నివాళి అర్పించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ వేలాది మంది విద్యార్థులు యువకులు రైతులు ఉద్యోగులు చేసిన ఉద్యమాలు అమరవీరుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ భాష యాస సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని బతుకమ్మ బోనాలు వంటి పండుగలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారురాష్ట్ర ఏర్పాటు అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తాగునీరు విద్యుత్ విద్యా సదుపాయాల అభివృద్ధితో పాటు రైతులకు సాగునీరు అందించేందుకు అనేక ప్రాజెక్టులు చేపట్టబడినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారుతెలంగాణ సాధనలో యువత పోషించిన పాత్రను గుర్తు చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే బాధ్యత కూడా యువతదేనని అన్నారు చదువు క్రమశిక్షణ కష్టపడి పనిచేసే తత్వంతో యువత ముందుకు సాగి అమరవీరుల కలలను సాకారం చేయాలని కోరారురాష్ట్రం ఏర్పడటం అంతిమ లక్ష్యం కాదని అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణమే అసలు లక్ష్యమని పేర్కొన్నారు కుల మత రాజకీయ భేదాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసి ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేయాలని అదే అమరవీరులకు అందించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ ఆత్మ కమిటీ చైర్మన్ సులకపల్లి వీరభద్ర రావు మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ జిల్లా పిసిసి సభ్యులు తుమ్మా రాంబాబు రేమల్ల కేదార్నాథ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారుఅనంతరం మున్సిపాలిటీ పరిధిలో మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలని ఆలోచనతో నూతనంగా ఏర్పాటు చేసిన అయిదు నూతన ట్రాన్స్ఫార్మర్ల ప్రారంభించారు ఈ క్రమంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి దాతలను అభినందించారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలకు అందాలి..

**తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాష్.**



**కొమురం ఆసిఫాబాద్,జూన్ 02(నేటి మనదేశమ్ ప్రతినిధి) :::** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అమలుపస్తున్న ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరాలని తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, కలెక్టర్ హరిత ,ఎస్పి నితిక పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మాట్, డేవిడ్, డీఎఫ్ఓ బాలమణి, అదనపు ఎస్పీ చిత్తరంజన్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, రైతు బీమా తదితర సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 2.26 కోట్ల మహిళా ప్రయాణాలు నమోదవగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 8,782 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. రైతు భరోసా కింద 1.32 లక్షల మంది రైతులకు రూ.131 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించామని, రైతు బీమా ద్వారా మరణించిన రైతుల కుటుంబాలకు తక్షణ సహాయం అందిస్తున్నామని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత బ్రేక్‌ఫాస్ట్ పథకం, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు, ఆరోగ్య మహిళ వంటి కార్యక్రమాలు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ, బ్యాంకర్లు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ పార్కులో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ అనిల్, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్,డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్,నాయకులు గాధవేని మల్లేష్ ,గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారాలు మారొచ్చు...కానీ ఉద్యమ చరిత్ర మారదు..!



**కామారెడ్డి,మే 02 (నేటి మనదేశమ్):** తెలంగాణ కోసం పోరాడిన ప్రతి క్షణంలో బిజెపి పేరు గర్వంగా వినిపిస్తుంది ఉన్నారు కామారెడ్డి ఎమ్మెల్యే కె.వి.ఆర్.స్వరాష్ట్ర సాధనకై కోసం బిజెపి తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఉద్యమ జ్వాలలో నిలిచిన బిజెపి జెండా ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల గుండెల్లో రెపరెపలాడుతోంది. అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అన్నారు.

## న్యాయవాదుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు పై హర్షం**

**రేవంత్ రెడ్డి చొరవకు ధన్యవాదాలు**

**న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్**



**జగిత్యాల,జూన్ 2, నేటి మన దేశమ్ ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల భద్రత, గౌరవం, స్వతంత్ర వృత్తి నిర్వహణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకు రావడం చారిత్రాత్మక నిర్ణయ మని న్యాయవాది, బీసీ సంఘం సంఘం అధికార ప్రతినిధి కూర్మాచలం ఉమా మహేష్ అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది ఉమా మహేష్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్య మంత్రి, న్యాయ శాఖ మంత్రి, ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయవాదులు ప్రజలకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తారనీ గుర్తు చేశారు. విధి నిర్వహణలో భాగంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న బెదిరింపులు, దాడులు, అవమానకర ఘటనలను నివారించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందాని తెలిపారు. ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందనీ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే న్యాయవాదుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఈ చట్టాన్ని అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా న్యాయవాదుల సంక్షేమం, వెల్ఫేర్ ఫండ్ బలోపేతం, యువ న్యాయవాదులకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. న్యాయవాదుల భద్రతకు చట్టబద్ధ రక్షణ కల్పించడం ద్వారా ప్రభుత్వం న్యాయ వృత్తి గౌరవాన్ని మరింత పెంచిందాని , ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వానికి తెలంగాణ న్యాయవాదుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ" న్యాయవాది ఉమా మహేష్ పేర్కొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం



**జగిత్యాల జూన్ 2(నేటి మన దేశమ్ ప్రతినిధి):**తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టాస్క జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన ఉద్యోగ, పెన్షనర్స్, సీనియర్ సిటిజెన్స్ నాయకులను ఆర్డీఓ పి. మధు సూదన్ సన్మానించారు. ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ ఉద్యోగుల జేఏ సీ చైర్మన్ ఎం. నాగేందర్ రెడ్డి, ట్రెసా అధ్యక్షులు ఎం. డి. వకీల్,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, ఎం. డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం, నాయకులు ఎం. డి. ఇక్బల్, సయ్యద్ యూసుఫ్, బాలయ్య, రాజ్ గోపాల్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## సుష్మా స్వరాజ్ సేవలు మరువలేనివి-ఎమ్మెల్యే పాయల్



**అదిలాబాద్ జూన్ 02 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రత్యేక తెలంగాణ సాధన కోసం సుమారు 1200 మంది అమరులైన త్యాగధనుల బలిదానాలను స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ బిల్లుకు పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ సంపూర్ణ మద్దతు ప్రకటించి,బిల్లు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు ఒక పార్టీ పాలనలో,గత రెండేళ్లుగా మరో పార్టీ పాలనలో కొనసాగుతున్నప్పటికీ,తెలంగాణ ఉద్యమ లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఆశించిన ఫలితాలు అందకపోవడంతో వారు మోసపోయిన భావనలో ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో నాయకులు జోగురవి,గంట జీవన్,సాయి,రెడ్డి,రాకేష్ ,వేద వ్యాస్,శ్రీనివాస్,సతీష్ ,ధోని జ్యోతి,విలాస్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com